ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
వరంగల్ రూరల్
20
బుధవారం 16, ఆగస్టు 2017



ఎలుకుర్తి పాఠశాల విద్యార్థుల కోలాటం

ఊరూరా జెండా పండుగ

జిల్లాలో స్వాతంత్ర్య వేడుకలు

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

లోపలి పేజీల్లో

కార్యదీక్షతో జిల్లా అభివృద్ధి



జిల్లాలో సర్వతో ముఖాభివృద్ధికి కృషి

పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అమలు..

రూ.1153 కోట్లతో టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు

94వేల మందికి రూ.10కోట్లతో పింఛన్లు

408 ఎకరాలు 144 మంది దళితులకు పంపిణీ

ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి

జేఎన్‌ఎస్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

జిల్లా సర్వతో ముఖాభివృద్ధి దిశగా పయనిస్తోందని, ముఖ్యమంత్రి జిల్లా అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టారని ఎమ్మెల్సీ, శాసన మండలి విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా మంగళవారం హన్మకొండలోని జేఎన్ స్టేడియం గ్రౌండ్‌లో పల్లా జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం మాట్లాడుతూ దేశంలోనే అతిపెద్ద మెగా టెక్స్‌టైల్ పార్క్ జిల్లాలో ఏర్పాటు కానుందని, 1190ఎకరాల్లో రూ.1,153 కోట్లతో ఏర్పాటయ్యే పార్క్‌తో లక్ష మందికిపైగా ప్రత్యక్ష, పరోక్ష, ఉపాధి అవకాశాలు లభించనుందన్నారు. స్వయం సహాయ సంఘాలకు కోట్లాది రూపాయలను లింకజీ రుణాలు అందించడం జరిగిందన్నారు. పాకాలలో కోటి రూపాయలతో కాటేజీల నిర్మాణంతోపాటు లాటింగ్, సైక్లింగ్ సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. 279 ఊళ్లను బహిరంగ మల విసర్జరహిత గ్రామాలుగా 2018 జూన్ నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. మిషన్ కాకతీయ మూడో దశలో రూ.48 కోట్లతో 160 చెరువుల మరమ్మతు పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయి. ఇళ్లు లేని నిరుపేదలకు రాయపర్తి, సంగెం, పరకాల, ఆత్మకూరు మండలాల్లో 200 ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయన్నారు. దాదాపు నాలుగు లక్షల 10వేల మంది రైతులకు రూ.1,515 కోట్ల నిధులతో నాలుగు విడుతలలో రుణ మాఫీ చేశామన్నారు.

-వరంగల్ రూరల్

3



జేఎన్‌ఎస్‌లో జాతీయ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేస్తున్న పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎంపీ, ఎమ్మెల్యేలు, కలెక్టర్, జేసీ



జేఎన్‌ఎస్‌లో ఆకట్టుకున్న ఎలుకుర్తి పాఠశాల విద్యార్థి వేషధారణ

దండాలయ్యా.. మట్టి గణపయ్య



కనిపించని మట్టి ప్రతిమల తయారీ

భారీగా కొలువుదీరనున్న పీవోపీ విగ్రహాలు

ఏటేటా తీవ్రమవుతున్న పర్యావణ ముప్పు

చైతన్యమవ్వని మండపాల నిర్వాహకులు

పట్టించుకోని సంబంధిత అధికారులు

20

అవార్డు అందిన వేళ

హైదరాబాద్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంగళవారం ముఖ్యమంత్రి చేతుల మీదుగా రాష్ట్రస్థాయి హరితమిత్ర అవార్డులను అందుకుంటున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి, డీఆర్‌డీఏ వై.శేఖర్‌రెడ్డి దృశ్యాలు.





ఉత్తమ అవార్డుల ప్రదానం


విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి చేతుల మీదుగా హరితమిత్ర అవార్డు అందుకుంటున్న మార్నేనేని రవీందర్‌రావు

స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని మంగళవారం జిల్లాకు చెందిన ఉత్తములకు అవార్డులను ప్రదానం చేశారు. ముఖ్యఅతిథి ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి ప్రతిభావంతులకు అవార్డులు అందజేశారు.


మల్లికార్జున్ నర్సంపేట, కమిషనర్ | రవీందర్‌రావు, వందేమాతరం 'ఫౌం' | సంతోష్, ఆర్వో గ్రామీణ ఖాదీ


సతీష్, ఫారెస్ట్ ఆఫీసర్ | రవి, వెటర్నరీ శాఖ | కోగిల్వాయి గ్రామ పంచాయతీ | సంగెం గ్రామ పంచాయతీ | ఆర్డీవో మహేందర్‌జీ | తహసీల్దార్ హరికృష్ణ | రాజేశ్వర్‌రావు, డిప్యూటీ తహసీల్దార్ | సంతోష్, సి.అసిస్టెంట్


సృజన, సీనియర్ అసిస్టెంట్ | ఎండీ. సుభానొద్దీన్, సీనియర్ అసిస్టెంట్ | రమేష్, జూనియర్ అసిస్టెంట్ | రాజు, వీఆర్‌వో | పురుషోత్తం, ఆఫీస్ సబార్డినేట్ | అశోక్, వీఆర్ఏ | శ్రీనివాస్, సీఐ, ఆత్మకూరు | నర్సింహులు సీఐ, పరకాల | బి. కిషన్, సీఐ, దుగ్గొండి | జగదీష్, ఎస్సై, చెన్నారావుపేట | నవీన్‌కుమార్, ఎస్సై, గీసుగొండ | క్రాంతి, కానిస్టేబుల్ | ఎండీ హుసేన్, కానిస్టేబుల్


నర్సయ్య, కానిస్టేబుల్ | మోహన్, కానిస్టేబుల్ | సుధాకర్, హోంగార్డు | అనిల్ కుమార్, ఏఈవో, పరకాల | నాగరాజు, ఏఈవో, సంగెం | రాజు, ఏఈవో, చెన్నారావుపేట | రాజన్న, ఏఈవో, వర్ధన్నపేట | మహబూబ్‌పాషా, ఆరోగ్యశ్రీ | సురేష్ , ఎంపీపీ, గీసుగొండ | గోవర్ధన్, ఆడిట్‌ఆఫీసర్ | రాజు, మెడికల్ ఆఫీసర్ | నర్సింహస్వామి, బీసీ కార్పొరేషన్ ఈడీ | రవీందర్‌రెడ్డి, ఈవో పీఆర్‌డీ , గీసుగొండ


విక్రమ్ కుమార్, డీటీ నర్సంపేట | విజయలక్ష్మి, హెచ్‌ఎం | ముజితాబా రహెమన్, హెచ్ఎం | రాంరెడ్డి ఫైర్ ఆఫీసర్ | వెంకటేశ్వర్లు, ఫైర్ మెన్ | పురుషోత్తం, డీఎఫ్‌వో | మోహన్, ఫారెస్టు బీట్ ఆఫీసర్ | సూర్యప్రసాద్, ఎస్సై, ఇంటెలిజెన్స్ | బుచ్చిరెడ్డి, హెడ్ కానిస్టేబుల్ | కుమారస్వామి, హెడ్ కానిస్టేబుల్ | రఘుపతి, డిప్యూటీ ఈఈ | అశోక్ ఆనంద్, డీఎం అండ్ హెచ్‌వో | ఎం. శ్రీదేవి , మెడికల్ ఆఫీసర్, పర్వతగిరి


సరిత, స్టాఫ్ నర్స్, గీసుగొండ | సుధ, మెప్మా, సంగెం | రాణి, స్టాఫ్ నర్స్, రాయపర్తి | సందీప్, ఏఈఈ, పరకాల | శివనారాయణ, ఏఈఈ, నర్సంపేట | రామకృష్ణ, ఏఈ, ఆత్మకూరు | రవీందర్‌రెడ్డి, ఈవో పీఆర్‌డీ, గీసుగొండ | ధర్మేందర్, సెక్రటరి నల్లబెల్లి | లింగారెడ్డి, డిప్యూటీ ఈఈ | సరోజిని, అసిస్టెంట్ ఈఈ | కరమ్‌చంద్, ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ | జయశ్రీ, ఎక్సైజ్ ఎస్సై, వర్ధన్నపేట | సదానందం, ఎక్సైజ్ హెచ్‌సీ, నర్సంపేట


రమాదేవి, ఆర్ అండ్ బీ ఈఈ | భద్రు, ఎంపీడీవో, సంగెం | మోహన్‌రావు, ఏపీవో, గీసుగొండ | ప్రసాద్ కుమార్, టెక్నికల్ అసిస్టెంట్ | రాజు, కంప్యూటర్ ఆపరేటర్ | సాయిలు, ఫీల్డ్ అసిస్టెంట్, పర్వతగిరి | రాజ్‌కుమార్,ఫీల్డ్ అసిస్టెంట్, నల్లబెల్లి | లలితాదేవి, ఏపీఎం, ఆత్మకూరు | నూరినిస్సా, కమ్యూనిటీ కో ఆర్డినేటర్ | దేవేందర్‌రెడ్డి, డిప్యూటీ ఈఈ | సుదర్శన్‌రావు, హెచ్‌డబ్ల్యూవో, సంగెం | అన్నపూర్ణ, సర్వేయర్ | వెంకటరంగారావు ,ఎస్టీ హాస్టల్, నర్సంపేట


రమాదేవి, సూపర్ వైజర్, నర్సంపేట | రమాదేవి, అంగన్ వాడీ టీచర్, పరకాల | లలిత, అంగన్‌వాడీ టీచర్, వర్ధన్నపేట | మూర్తిరెడ్డి, ఎంపీడీవో నల్లబెల్లి


హరితమిత్ర అవార్డును అందుకుంటున్న నర్సంపేట గ్రామ పంచాయతీ


ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు అందుకుంటున్న శ్రీ [illegible] గ్రామ పంచాయతీ


గంగదేవిపల్లి గ్రామపంచాయతీ


మోహనకృష్ణ, సూపరింటెండెంట్, రాయపర్తి | సామ్రాట్, డివిజన్ మేనేజర్ 108 | సాయిచరణ్, ఎంపీడీవో, గీసుగొండ


మచ్చాపూర్ గ్రామపంచాయతీ


కన్నారావుపేట గ్రామపంచాయతీ


ఒంటిమామిడిపల్లి గ్రామపంచాయతీ


స్వచ్ఛ విద్యాలయ అవార్డు అందుకుంటున్న దామెర వెంకటాపూర్ పాఠశాల

సర్వతో ముఖాభివృద్ధికి కృషి

☞ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి

వరంగల్‌రూరల్ : జిల్లా అన్నిరంగాల్లో అభివృద్ధి సాధిస్తోందని.. దీనిపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టిని సారించారని ఎమ్మెల్సీ, శాసన మండలి విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా మంగళవారం హన్మకొండలోని జేఎన్ స్టేడియం గ్రౌండ్‌లో ఎమ్మెల్సీ రాజేశ్వర్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగుర వేశారు. పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ



హన్మకొండలోని జేఎన్ మైదానంలో మాట్లాడుతున్న పల్లా రాజేశ్వర్‌రెడ్డి

సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రాధాన్యత ఉన్న జిల్లాల్లో వరంగల్ రూరల్ జిల్లా ప్రగతిపథంలో పయనిస్తోందని కొనియాడారు. ఈ ఏడాది 11వేల 308స్వయం సహాయ సంఘాలకు రూ.237 కోట్లను లక్ష్యంగా నిర్దేశించుకొని జూలై వరకు 1392సంఘాలకు రూ.40కోట్లతో బ్యాంక్ లింకేజీ రుణాలు అందిచామన్నారు. స్త్రీనిధి ద్వారా రూ.91కోట్ల రుణాలను ఇవ్వనున్నామని.. ఇప్పటికే రూ.14 కోట్లను అందించామన్నారు. పాకాలలో సుమారు కోటి రూపాయలతో కాటేజీల నిర్మాణం, పర్యాటకుల కోసం లాటింగ్, సైక్లింగ్ సదుపాయాలను కల్పిస్తున్నామన్నారు. సేద్యపుకుంటలు, గ్రామాలలో శ్మశానవాటికలు, డంపింగ్ యార్డు ఏర్పాటుల తోపాటు 279గ్రామాలను బహిరంగ మలవిసర్జన గ్రామాలుగా 2018జూన్ నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు ఇప్పటికే 44 గ్రామాలను ఓడీఎఫ్ గ్రామాలుగా ప్రకటించామన్నారు.

జిల్లాలో దాదాపు 2లక్షల ఇళ్లకు మంచినీరు సరఫరాకు 777ఆవాసాలలో రూ.199 కోట్ల నిధులతో పనులు జరుగుతున్నాయని పలా వివరించారు. జోగంపల్లి ప్రాజెక్టు ద్వారా శాయంపేటలో 25ఆవాసాలకు పరకాల నియోజకవర్గంలోని 175ఆవాసాలకు ఈ డిసెంబర్ నాటికి ఆవాసాలకు నీరందించేందుకు కృషి చేస్తున్నాం. మిషన్ కాకతీయ మొదటి, రెండో దశలలో 322 చెరువులను రూ.182 కోట్ల నిధులతో మరమ్మత్తు పనులు చేయడం జరుగుతుంది. మూడోదశలో రూ.48 కోట్లతో 160 చెరువుల మరమ్మతుల పనులు వివిధ దశల్లో పురోగతిలో ఉన్నాయన్నారు.

నిరుపేదలకు జిల్లాలోని రాయపర్తి, సంగెం, పరకాల, ఆత్మకూరు మండలాల్లో మొత్తం 200ఇళ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. 600కిట్‌లను ప్రసవించిన స్త్రీలకు కేసీఆర్ కిట్ ద్వారా గర్భిణీలకు అబ్బాయి పుడితే రూ.12వేలు, అమ్మాయి అయితే రూ.13 వేల సహాయం 4దశలలో అందించడంతో పాటు రూ.2వేలు విలువైన 16 రకాల శిశువు వస్తువులను అందిస్తున్నాం.

భూమి కొనుగోలు పథకం కింద 408 ఎకరాల భూమిని కొనుగోలు చేసి 144మంది దళితులకు అందించాం. రూ.5 కోట్లతో జిల్లాలోని ఆడ పిల్లల పెండ్లికి ఆర్థిక చేయూతను అందించేందుకు కల్యాణలక్ష్మి, షాది ముబారక్ ద్వారా 1000మంది వధువులకు అందించాం. జిల్లా 711చెరువులు, రూ.2.57 కోట్ల చేపపిల్లలను వదిలేందుకు ప్రణాళిక సిద్ధం చేసి టెండర్లు పూర్తి చేశాం. జిల్లాలో బలహీన, దళిత, గిరిజన, మైనార్టీ వర్గాల సంక్షేమానికి ఎస్సీ, బీసీ, గిరిజన, మైనార్టీ శాఖల ద్వారా రూ.20.25కోట్ల నిధులతో పలు స్వయం ఉపాధి పథకాలు మంజూరు చేశామన్నారు.

కుల వృత్తులకు ప్రోత్సాహం..

కుల వృత్తులను ప్రోత్సహించి ఆదాయ వనరులను పెంచేందుకు జిల్లాలో 237 గొల్ల కురుమల సంఘాలలో 26,152 మంది సభ్యులు ఉండగా మొదటి విడతలో 13,111 మంది సభ్యులకు గొర్రె పిల్లలను పంపిణీ చేశామని ఎమ్మెల్సీ పల్లా అన్నారు. పంపిణీలో అవకతవకలకు అరికట్టేందుకు టోల్‌ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేశాం. అలాగే జిల్లాలో సుమారు 2.2 లక్షల మంది ఆహార భద్రత కార్డుదారులకు రూపాయికి కిలో చొప్పున ప్రతీ ఒక్కరికి 6 కిలోల బియ్యాన్ని అందిస్తున్నాం. రబీలో 97 ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా లక్షా27 వేల 346 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం.

రైతులకు పెద్దపీఠ..

జిల్లాలో దాదాపు నాలుగు లక్షల పదివేల మంది రైతులకు నాలుగు విడుతల్లో రుణ మాఫీ చేశాం. వచ్చే ఏడాది నుంచి పంట పెట్టుబడికి రూ.8వేలను రెండు విడతలలో ఖరీఫ్, యాసంగి పంటలకు అందిస్తాం. జిల్లాలో 55వేల మంది రైతులకు సంబంధించి భూముల క్రమబద్ధీకరించడం జరుగుతోంది. జిల్లాలో గుడుంబా తయారీ, అమ్మకం, రవాణాను అరికట్టి వ్యాపారం మానేసిన కుటుంబాలకు పునరావాసం కింద 123 మందికి ఆటోలు, గొర్రెలు, గేదెలు ఇచ్చామన్నారు.

హరితహారంలో అవార్డు రావడం సంతోషం..

హరితహారం కార్యక్రమం ద్వారా జిల్లాలో ఈ ఏడాది కోటి 10లక్షల మొక్కల లక్ష్యాన్ని నిర్దేశించుకొని, ఇప్పటికే 70శాతం లక్ష్యం పూర్తి చేసుకోవడం జరిగింది. హరితహారంలో జిల్లాకు రాష్ట్రస్థాయిలో అవార్డు రావడం సంతోషంగా ఉందని పల్లా పేర్కొన్నారు.

అతిపెద్ద టెక్స్‌టైల్ పార్క్ ఏర్పాటు..

దేశంలోనే అతిపెద్ద మెగా టెక్స్‌టైల్ పార్క్‌ను జిల్లాలో ఏర్పాటు కానుంది. 1190ఎకరాల్లో ఏర్పాటు కానున్న పార్క్ ద్వారా సుమారు లక్ష మందికిపైగా ప్రత్యక్ష, పరోక్ష, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. జిన్నింగ్, స్పిన్నింగ్, వీలింగ్, బట్టల తయారీ, ఫైబర్ టు ఫ్యాబ్రిక్ పాలసీతో ఇప్పటికీ డీపీఆర్ పూర్తయింది. త్వరలో టెక్స్‌టైల్ పార్క్‌కు శంకుస్థాపన చేయనున్నాం. బంగారు తెలంగాణ సాధన కోసం యంత్రాంగం శాయశక్తులా కృషి చేస్తుండడం అభినందనీయం.. అందుకు కలెక్టర్ ప్రశాంత్ జీవన్‌పాటిల్ కృషి మరువలేనిదన్నారు.

ఈ వేడుకల్లో కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్, ఎంపీ పసునూరి దయాకర్, ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, అరూరి రమేష్, జేసీ హరిత, డీసీపీ ఇస్మాయిల్, డీఎఫ్‌వో అక్బర్, ట్రెయిన్ కలెక్టర్ సంతోష్‌నాయక్ తదితర అధికారులు పాల్గొన్నారు.



వేడుకలకు హాజరైన స్వాతంత్ర్య సమరయోధులు



వివిధ వేశధారణ విద్యార్థులతో ఆర్డీవో

నర్సంపేటను అభివృద్ధి పథంలో నడిపిద్దాం

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆర్డీవో రవి

నర్సంపేట : జిల్లాలోనే నర్సంపేటను అభివృద్ధి పథంలో నడిపిద్దామని ఆర్డీవో రవి అన్నారు. ఆర్డీవో కార్యాలయంలో 71 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా మంగళవారం ఆర్డీవో రవి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, విద్యార్థులచే గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాదాబైనామా పథకం కింద డివిజన్‌లో 43వేల 127 దరఖాస్తులను స్వీకరించి 24వేల 991 మంది రైతుల సమస్యలను పరిష్కరించి గ్రామసభల ద్వారా 1బీ పట్టాలు అందించినట్లు తెలిపారు. హరితహారం పథకం కింద ఇప్పటి వరకు అన్ని వర్గాల ప్రజల భాగస్వామ్యంతో 15లక్షల 96 వేల మొక్కలను నాటడం జరిగిందన్నారు. మిషన్ కాకతీయ పథకం కింద 55 చెరువుల్లో 14,100 లక్షల క్యూబిక్‌మీటర్ల పూడికతీత పనులు చేపట్టడం జరిగిందన్నారు. కల్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ పథకం కింద 1217 మంది దళిత, గిరిజన, మైనార్టీ యువతులకు పెళ్ళికానుకగా ఒక్కొక్కరికి రూ:71 వేల వంతున నిధులను అందించడం జరిగిందన్నారు. నియోజకవర్గంలోని ఆరుమండలాల్లో డబుల్ బెడ్‌రూంల పథకం కోసం ప్రభుత్వ స్థలం గుర్తించి ప్రభుత్వానికి నివేదిక పంపామన్నారు. నర్సంపేటలో ఇదే పథకం 960 డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణం కోసం 24 ఎకరాల భూమిని సేకరించినట్లు వివరించారు. వివిధ విభాగాల ద్వారా అనేక పథకాల అమలులో అభివృద్ధిని సాధిస్తూ బంగారు తెలంగాణే లక్ష్యంగా నర్సంపేట రెవెన్యూ డివిజన్ ముందుకు సాగుతుందన్నారు. మరింత అభివృద్ధి సాధించడానికి ప్రతీ ఒక్కరు తోడ్పాటును అందించాలని ఆర్డీవో రవి కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పూల్‌సింగ్ చౌహాన్, ఏవో శంకర్‌లింగం, నర్సంపేట వైస్ ఎంపీపీ కట్ల సుదర్శన్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు బండి రమేశ్, ఎర్రయాకూబ్‌రెడ్డి, అజ్మీర శ్రీనివాస్, అక్కపెల్లి రమేశ్, ఆర్డీవో కార్యాలయ ఉద్యోగులు, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో వాఖ్యాతగా వివేకవర్ధని పాఠశాల ఉపాధ్యాయుడు డీఎస్ఆర్ మూర్తి వ్యవహరించారు.

ఆకట్టుకున్న విద్యార్థుల ఫిరమిడ్ విన్యాసాలు, వేషధారణ

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఆర్డీవో కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థుల వేషాధారణల్లో జాతిపిత మహాత్మగాంధీ, భారతమాత, అల్లూరి సీతారామరాజు, సుభాష్ చంద్ర బోస్, మథర్ థెరిస్సా, ఝున్సీ లక్ష్మీభాయి, చాచా నెహ్రూ, పోలీస్, సాంస్కృతిక కార్యక్రమాలు, పిరమిడ్ విన్యాసాలు అలరించాయి. పట్టణంలోని , గీతాంజలి, మథర్స్ ల్యాండ్, విజ్‌డమ్, మాంటిస్సోరి, డఫోడిల్స్ తదితర పాఠశాలల విద్యార్థులు ప్రదర్శించిన కోలాటం, జానపద నృత్యాలు, పిరమిడ్ విన్యాసాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వివిధ వేషధారణలు ధరించిన చిన్నారి బాలబాలికలను ఆర్డీవో రవి, తహల్దార్ పూల్ సింగ్‌చౌహాన్, వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు అభినందించారు.



స్వాతంత్ర వేడుకలనుద్దేశించి మాట్లాడుతున్న ఆర్డీవో రవి



విద్యార్థుల గౌరవ వందనం స్వీకరిస్తున్న ఆర్డీవో రవి



నర్సంపేట ఆర్డీవో కార్యాలయంలో..



స్వాతంత్ర్య వేడుకల్లో నృత్యం చేస్తున్న విద్యార్థులు

గ్రామాల్లో స్వచ్ఛభారత్ ర్యాలీలు

చెన్నారావుపేట : మండలంలోని అమీన్ పేట, పాతమగ్ధుంపురం, చెన్నారావుపేట, ఉప్పరపల్లితో పాటు పలు గ్రామాల్లో మంగళవారం స్వచ్ఛ భారత్ ర్యాలీలను ఎంపీడీవో ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికీ వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకోవాలన్నారు. మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. వ్యక్తిగత పరిశుభ్రతను అందరూ పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రాంరెడ్డి, బ్యాంకు మేనేజర్ ఈశ్వర్‌రావు, సాంబరెడ్డి, సర్పంచ్ విజయరామరాజు, ఎంపీటీసీ కుమారస్వామి, హైమా మల్లయ్య, లాలు, బాబుగౌడ్, ఉపసర్పంచ్ శ్రీధర్‌రెడ్డి, కర్ణాకర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

దుగ్గొండిలో...

దుగ్గొండి : మండలంలోని పలు గ్రామాల్లో ఓడీఎఫ్ స్వచ్ఛభారత్ ర్యాలీలు నిర్వహించారు. మండలకేంద్రంలో ఎంపీపీ కుక్కమూడి సుశీల జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. మండలంలోని రేకంపల్లిలో సర్పంచ్ మంద లక్ష్మి, తిమ్మంపేటలో సర్పంచ్ నరహరి రమాదేవి, పలు గ్రామాలో ర్యాలీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మోడెం మల్లేశం, ఈవోపీఆర్డీ కాజామైనొద్దిన్, ఏవో దయాకర్, ఉమారవీందర్, తదితరులు పాల్గొన్నారు.



దుగ్గొండిలో ఓడీఎఫ్ గ్రామ ర్యాలీని ప్రారంభిస్తున్న ఎంపీపీ సుశీల

పాఠశాలకు ఫ్యాన్ బహూకరణ

దుగ్గొండి : మండలంలోని వెంకటాపురం శివారు లక్కమారిపల్లి ప్రాథమిక పాఠశాలకు మంగళవారం విలేజ్ డెవలప్‌మెంటు ఫోరం అధ్యక్షుడు ఉమామహేశ్వర్ రెడ్డి ఫ్యాన్ బహూకరించారు. అనంతరం విద్యార్థులతో గ్రామంలో స్వచ్ఛభారత్ ర్యాలీ నిర్వహించారు. ప్రతీ ఇంటిలో మరుగుదొడ్డిని నిర్మించుకోవాలని నినాదాలు చేశారు. వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమారాజు, ఉపసర్పంచ్ సుధాకర్, భుజాంగరావు, ఉమామహేశ్వర్, జమాలొద్దిన్ పాల్గొన్నారు.

నేతాజీ గురుకులంలో పూర్వవిద్యార్థుల సమ్మేళనం

ఖానాపురం : మండలకేంద్రంలోని నేతాజీ ఎయిడెడ్ పాఠశాలలో మంగళవారం పూర్వవిద్యార్థుల సమ్మేళనాన్ని నిర్వహించారు. 2005-06 సంవత్సరానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థులు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని గురువులను ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు పెన్నులు, ప్యాడ్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సెక్రెటరీ నారాయణరావు, హెచ్ఎం నాయుడు, ఉపాధ్యాయులు రాంమోహన్‌రావు, లక్ష్మణాచారి, లక్ష్మణ్‌రావు, పూర్వ విద్యార్థులు గంగపురం రాజు, ఏరుకొండ శ్రీనివాస్, కామని ప్రకాష్, గూడూరి అరుణ్, వనపర్తి సతీష్, మహేష్, గంగాధర్, వంశీ తదితరులు పాల్గొన్నారు.



నేతాజీ గురుకులంలో పూర్వ విద్యార్థులు

ఓంకార్ కుమారుడి మృతికి ఎంసీపీఐ(యూ)సంతాపం

చెన్నారావుపేట : నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివంగత ఓంకార్ కుమారుడు డాక్టర్ విజయ్‌కుమార్ మృతికి ఎంసీపీఐ(యూ) నాయకులు మంగళవారం సంతాపం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యుడు కన్నం వెంకన్న, అచ్చయ్య నాయక్, రాజన్న, కుమారస్వామి, ఎల్లయ్య, జన్ను రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నల్లబెల్లిలో...

నల్లబెల్లి : నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దివంగత మద్దికాయల ఓంకార్ తనయుడు, డాక్టర్ విజయ్‌కుమార్ మృతికి మండల సీపీఎం, ఎంసీపీఐ సంతాపాన్ని ప్రకటించాయి. మండల కేంద్రంలో ఆయా పార్టీల ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో మండల కార్యదర్శులు కడియాల వీరాచారి, దామ సాంబయ్య మాట్లాడారు. ఈ సభలో బొడిగ సమ్మయ్య, నాగెల్లి శ్రీధర్, నాగంపల్లి వీరన్న తదితరులు పాల్గొన్నారు.



సంతాపం వ్యక్తం చేస్తున్న ఎంసీపీఐ(యూ) నాయకులు

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

● ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జెండా ఆవిష్కరణ ● ఆకట్టుకున్న విద్యార్థుల వేషధారణలు



నర్సంపేట నగర పంచాయతీ ఆవరణలో...

నర్సంపేట టౌన్ : నర్సంపేట నియోజకవర్గంలో మంగళవారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, స్వచ్ఛంధ సంస్థలు, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అందులో భాగంగా నర్సంపేటలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో ఆర్డీవో రవి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార పూల్‌సింగ్‌చౌహాన్, నగర పంచాయతీ కార్యాలయంలో చైర్మణ్ నాగెల్లి వెంకట్‌నారాయణగౌడ్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బాదావత్ భద్రమ్మ, ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ మురళీధర్ పోలీస్ స్టేషన్‌లో సీఐ దేవేందర్‌రెడ్డి, ఎస్సై హరికృష్ణ, రాజు వర్మ, నాగ్‌నాథ్‌లతో కలిసి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆర్టీసీ డిపోలో డిపో మేనేజర్ విజయ్, ట్రాన్స్‌కో కార్యాలయంలో డీఈ విజయ్‌కుమార్, అటవీ శాఖ కార్యాలయంలో రేంజర్, మున్సిఫ్ కోర్టులో మెజిస్ట్రేట్, వ్యవసాయశాఖ కార్యాలయంలో ఏడీఏ శ్రీనివాస్‌రావు, ఏవో యాదగిరి, ఏఈవో మెండ్ అశోక్‌లు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ప్రభుత్వ కార్యాలయాలల్లో ఆయా కార్యాలయ అధికారులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. నర్సంపేటలోని సిద్ధార్థ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ గోగుల ప్రభాకర్‌రెడ్డి, కాకతీయ కళాశాలలో ప్రిన్సిపాల్ వీరమల్ల మాధవరెడ్డి, కేఎస్‌ఆర్ మహిళా డిగ్రీ కళాశాలలో నరహరి స్వాతి రాజేందర్‌రెడ్డి, బిట్స్ కళాశాలలో చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ఆచార్య డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ జీజుల సాగర్, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ చంద్రమౌళి, డఫోడిల్స్ ఉన్నత పాఠశాలలో చైర్మన్ చింతల నరేందర్, అక్షర పాఠశాలలో చైర్మన్ రాజేంద్రప్రసాద్‌రెడ్డి, మేనేజర్ యాదగిరి ప్రిన్సిపాల్ పి.రాజేంద్రప్రసాద్, ఆర్,జ్యోతి జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఉదయశ్రీ పాఠశాలలో కరస్పాండెంట్ నిమ్మాని జగదీశ్వర్, నర్సంపేట సబ్ జైల్లో జైల్ సూపరింటెండెంట్ మంగ్యా, సిబ్బంది వెంకన్న, శ్రీరాంప్రసాద్, భేగ్, రవి, లక్ష్మణ్, ఇజాస్, శ్రీనివాస్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించి ఖైదీలకు స్వీట్లను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు పెండెం రామానంధ్, మండల అధ్యక్షుడు భానోతు లక్ష్మణ్‌నాయక్ జాతీయ జెండాను ఎగురవేశారు. బీజేపీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కందకట్ల రాకా రాజు జాతీయ జెండాను ఎగురవేశారు. బాయ్స్ యూత్ క్లబ్ ఆధ్వర్యంలో కొలువుల రాంబాబు, మండలంలోని 12 గ్రామపంచాయతీలో సర్పంచ్ లు ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు జాతీయ జెండాలను ఎగురవేశారు.

ఖానాపురంలో...



ఖానాపురం జీపీ కార్యాలయంలో...

ఖానాపురం: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పలు ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, పాఠశాలల్లో, జీపీ కార్యాలయాల్లో జాతీయ జెండాలు ఎగురవేశారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, తహసీల్ కార్యాలయంలో తహసీల్దార్ రజిని, పోలీస్ స్టేషన్‌లో ఏఎస్సై కుమారస్వామి, జీపీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు, ఖానాపురంలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేశారు. హైస్కూల్‌లో పూర్వవిద్యార్థి వేములపల్లి సుబ్బారావును ఘనంగా సన్మానించారు. విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు.

చెన్నారావుపేటలో...



చెన్నారావు పేటలో...

చెన్నారావు పేట: మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల పరిషత్ కార్యాలయంలో, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎంపీపీ జక్క అశోక్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై జగదీష్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సుభాషిణీ, గ్రామ పంచాయితీ కార్యాలయంలో సర్పంచ్ హంస విజయరామరాజు, ఐకేపీ కార్యాలయంలో ఏపీవో ఈశ్వర్, సిద్ధార్ధ గురుకుల విద్యాలయంలో కంది గోపాల్‌రెడ్డి, జాగృతి పాఠశాలలో కరస్పాండెట్ ఈగ సత్యనారయణ, టీఆర్‌ఎస్ పార్టీ, బీజేపీ, టీడీపీ, కార్యాలయాల్లో అధ్యక్షులు కంది కృష్ణారెడ్డి, సంగెం శంకర్, బల్గూరి నరేందర్‌రెడ్డి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ విరీన్, సొసైటీ కార్యాలయంలో చైర్మన్ మొగిలి వెంకట్‌రెడ్డి, రాదారపు సాంబరెడ్డి, జాతీయ జెండాలను ఎగురవేశారు.

నెక్కొండలో...



నెక్కొండ తహసీల్దార్ కార్యాలయంలో..

నెక్కొండ : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మండలంలో ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ విశ్వనారాయణ, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ అజయ్‌కుమార్, పోలీస్ సర్కిల్ కార్యాలయంలో ఎస్సై సాయన్న, సొసైటీ, మార్కెట్ కార్యాలయాల్లో చైర్మన్‌లు కొమ్మారెడ్డి రవీందర్‌రెడ్డి, గుంటుక సోమయ్య, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ విక్టోరియా, పీహెచ్‌సీలో డాక్టర్ లక్ష్మణ్, డాక్టర్ మహేంద్రన్, ఏవో కార్యాలయంలో ఏవో సంపత్‌రెడ్డి, ప్రభుత్వ, ప్రైవేటు వాణిజ్య, వ్యాపార సంస్థలు, విద్యాసంస్థలు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయం, రాజీవ్ నగర్‌లో జడ్పీటీసీ బక్కి కవితఅశోక్, నెక్కొండ బ్లాక్ అధ్యక్షుడు కొమ్ము రమేష్, ఫోటోగ్రాఫర్స్ సంఘం అధ్యక్షుడు కుడికాల రఘువీర్, రిటైర్డ్ ఉద్యోగుల సంఘ భవనంలో అధ్యక్షుడు గటిక మల్లయ్య జాతీయ జెండాను ఎగురవేశారు. కాగా డింగరి శ్రీనివాసాచారి జ్ఞాపకార్థం స్థానిక హైస్కూల్ విద్యార్థులకు ప్రతిభ పురస్కారాలను డింగరి పవన్‌కుమార్, బోడ్డుపల్లి అజయ్ అందించారు. అలాగే హైస్కూల్‌లో అభివృద్ధి పనులకు టీఆర్‌ఎస్ నాయకులు తాటిపల్లి శివకుమార్ రూ.10 వేల విరాళం అందించారు.

దుగ్గొండిలో...

దుగ్గొండి : మండలంలో స్వాతంత్ర్యదినోత్సవం వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కుక్కమూడి సుశీల, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సత్యనారాయణరావు, వ్యవసాయ కార్యాలయంలో ఏవో దయాకర్, టీఆర్‌ఎస్ కార్యాలయంలో మండల అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్, టీడీపీ కార్యాలయంలో చుక్క రమేశ్, కాంగ్రెస్ కార్యాలయంలో తొకల శ్రీనివాస్‌రెడ్డి, పోలీసుస్టేషన్‌లో ఎస్సై భాస్కర్‌రెడ్డి, ఆరోగ్యకేంద్రంలో డాక్టర్ కొంరయ్య, ఎస్‌బీఐ ముందు మేనేజర్ శ్రీధర్, సొసైటీ కార్యాలయంలో అధ్యక్షుడు రేవూరి సురేందర్‌రెడ్డి, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ చందన జాతీయ జెండా ఎగురవేశారు. అదే విధంగా గ్రామాల్లోని పాఠశాలలు, యువజన సంఘాలు, ఆటో కార్మికులు, సంబరాలు జరుపుకున్నారు.

నల్లబెల్లిలో...

నల్లబెల్లి : మండలంలో స్వాతంత్ర్యదినోత్సవ వేడుకలు జరిగాయి. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ భానోతు సారంగపాణి, తహసీల్దార్ తహసీల్దార్ రాజేంద్రనాథ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై రాజమౌళి, మండల సమాఖ్యలో అధ్యక్షురాలు గొనె శ్రీదేవి, ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షుడు గుండెకారి మోహన్‌రావు, పీఏసీఎస్‌లో చైర్మన్ ఉప్పుల మొగిలి, రైతు రక్షణ సమితిలో అధ్యక్షుడు నీల శ్రీనివాస్‌గుప్తా, టీఆర్‌ఎస్, టీడీపీ, కాంగ్రెస్ కార్యాలయాల్లో ఉడ్గుల ప్రవీణ్, మామిండ్ల చిన్నమోహన్‌రెడ్డి, చిట్యాల తిరుపతిరెడ్డి, గ్రంథాలయంలో లక్ష్మినారాయణ, కాకతీయ గురుకులంలో మేడవరపు కమలాకర్‌రావు, గిరిజన ఆశ్రమంలో రమాదేవి, కస్తూర్బాలో సునిత, గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో సర్పంచ్‌లు, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో హెచ్‌ఎంలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో టీచర్లు, ప్రభుత్వ వైద్యశాలల్లో డాక్టర్లు, యువజన, ఆటోయూనియన్ల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఎగురవేశారు.

పర్వతగిరిలో...



పర్వతగిరి రెవెన్యూ కార్యాలయంలో...

పర్వతగిరి : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ రంగు రజిత, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై క్రాంతికుమార్, టీఆర్‌ఎస్ కార్యాలయంలో అధ్యక్షుడు రథన్‌రావు, ఆటో యూనియన్ అడ్డా వద్ద గౌరవ అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, చౌటపెల్లి, పర్వతగిరి పీఏసీఎస్‌లలో చైర్మన్లు గంధం బాలరాజు, అశోక్‌రావు, ఆయా గ్రామపంచాయతీ కార్యాలయాల్లో సర్పంచులు, అధికారులు, పాఠశాలల్లో హెచ్‌ఎంలు, యువజన కార్యాలయాల ముందు అధ్యక్షులు జెండా ఆవిష్కరించారు. ఆయా గ్రామాల్లో గ్రామంపంచాయతీల ఆధ్వర్యంలో స్వచ్ఛ ర్యాలీలు నిర్వహించారు.

రాయపర్తిలో...

రాయపర్తి : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ రాంమూర్తి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ విజయ నామనాయక్, పోలీస్‌స్టేషన్‌లో శ్రీధర్, పీహెచ్‌సీలో వైద్యురాలు విద్యారెడ్డి, పీఏసీఎస్‌లో చైర్మన్ సుధీర్‌రెడ్డి, ఎమ్మార్సీలో ఎంఈవో రంగయ్య, ప్రభుత్వ పాఠశాలల్లో హెచ్‌ఎంలు, రాజీవ్ చౌరస్తాలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు హమ్యానాయక్, అమరవీరుల స్థూపం వద్ద టీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అనిమిరెడ్డి, బీజేపీ కార్యాలయంలో అధ్యక్షుడు నరేందర్, జాతీయ జెండాను ఆవిష్కరించారు. లహరి పాఠశాల విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.

వర్ధన్నపేటలో...

వర్ధన్న పేట : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా జరిగాయి. మండల పరిషత్ కార్యాలయలో ఎంపీపీ రవీందర్‌రావు, గాంధీసెంటర్‌లో జడ్పీటీసి సారంగపాణి, తహసీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ కనకయ్య, పోలీస్‌స్టేషన్‌లో ఏసీపీ దుర్గయ్యయాదవ్, పీహెచ్‌సీలో డాక్టర్ విజయలక్ష్మీ, బస్టాండ్‌లో కాంగ్రెస్ నాయకులు, ఇల్లంద వ్యవసాయ మార్కెట్ కార్యాలయంలో చైర్మన్ సంపత్‌రెడ్డి, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో హెచ్‌ఎంలు జెండావిష్కరణ చేశారు.



దుగ్గొండిలో 70 మీటర్ల జాతీయ జెండాతో ర్యాలీ చేస్తున్న విద్యార్థులు



వర్ధన్న పేట గాంధీ సెంటర్‌లో...

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

చెన్నారావుపేట : మండలంలోని లింగగిరి గ్రామ శివారు తోపనగడ్డ తండా సమీపంలో మంగళవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు ఎస్సై జగదీష్ తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. నెక్కొండ మండలం చంద్రుగొండ శివారు గొల్లపల్లెకు చెందిన యాసబోయిన శివకుమార్(20) వీరమల్ల రంజిత్‌తో కలిసి ద్విచక్ర వాహనంపై గూడూర్‌కు వెళ్తుంగా తోపనగడ్డ తండా క్రాస్ రోడ్డు వద్ద ఎదురుగా వస్తున్న ఆటో, ద్విచక్ర వాహనంను ఢీ కోట్టడంతో ఇద్దరు తీవ్రగాయాలపాలైయ్యారు. చికిత్స కోసం వరంగల్ ఎంజీఎంకు తరిలించారు. చికిత్స పొందుతూ శివకుమార్ మృతి చెందినట్లు ఎస్సై తెలిపారు.

గుడుంబాను వదిలిన కుటుంబాలకు ఉపాధి

ప్రభుత్వ విఫ్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి



ఆటోలను అందిస్తున్న రాజేశ్వర్‌రెడ్డి

సంగెం : గుడుంబా తయారీని వదిలి జీవనం సాగిస్తున్న 123మందికి ప్రభుత్వం అందించిన ఆటోలు, గొర్రెలను అందించడం జరిగిందని ప్రభుత్వ విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి చెప్పారు. మంగళవారం పంద్రాస్టు వేడుకల్లో భాగంగా నర్సంపేట, వర్ధన్నపేట, పరకాల ఎక్సైజ్ సర్కిల్‌లకు చెందిన 123మందికి గాను 102 మందికి ఉపాధి కలిపించడం జరిగిందని చెప్పారు. ఇందుకోసం ప్రభుత్వం రూ.2కోట్ల నాలుగు లక్షల ఖర్చుతో ఆటో, గొర్రెలు కొనుగోలు చేసి లబ్ధిదారులకు అందించడం జరిగిందన్నారు. మిగతా 21మందికి త్వరలోనే అందించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, పరకాల ఎమ్మెల్యే చల్లాధర్మారెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేశ్, ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ సురేష్‌రాథోడ్, సీఐలు కరంచంద్, కరుణశ్రీ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



తహసీల్దార్ కార్యాలయంలో జెండాకు వందనం చేస్తున్న అధికారులు

శాయంపేట : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో, వివిధ పార్టీలు, యూనియన్‌ల ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. మండలకేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బాసని రమాదేవి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై నరేష్‌కుమార్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకటభాస్కర్ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వల్పదాసి చంద్రమౌళి, చంద్రప్రకాశ్, రవి, రవీందర్, మహేందర్‌రెడ్డి, శివ, రాము పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు బహూకరణ

మండలకేంద్రంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు దాతలు నగదును అందజేశారు. బాసని అరుణ వారి కుమార్తెలు కలిసి విద్యార్థిని నూటెంకి స్నేహకు రూ.5వేలు, దిడ్డి రమేష్‌కు రూ.3వేలను గోరంటల వర్ష, బాసని జ్యోతిలకు అందజేశారు. పత్తిపాకలో 1996-97 పదవ తరగతి పూర్వ విద్యార్థులు క్రీడా దుస్తులు, సామగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రమేష్‌బాబు, పూర్వ విద్యార్థులు ఐరబోయిన సురేందర్, సతీష్, అజయ్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



పాఠశాలలో కలుసుకున్న పూర్వ విద్యార్థులు

శాయంపేట : మండలంలోని పెద్దకోడెపాక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం 1986-87 పదవతరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. డిజి తరగతి గదికి సౌకర్యాలు, రూ.60వేల విలువ చేసే ఎల్‌సీడీ టీవీతో పాటు రూ.30వేల న్యాప్‌కిన్స్ మిషన్‌లను ఎన్‌ఆర్‌ఐలు చింతపట్ల రాజయ్య, కొండ శ్రీనివాస్ అందజేశారు. 5గురు విద్యార్థులకు సైకిళ్ళను అందజేసేందుకు నగదును అందజేశారు. అలాగే పెద్దకోడెపాక క్రాస్‌రోడ్డు వద్ద బస్‌షెల్టర్ నిర్మాణానికి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం బద్దం సుదర్శన్‌రెడ్డి, సర్పంచ్ ఇమ్మడిశెట్టి రవీందర్, పూర్వ విద్యార్థుల సమ్మేళన కన్వీనర్ ఎమ్డీ మైనొద్దిన్, భద్రయ్య, రాజిరెడ్డి, సంతోష్, బలరాం, శ్రీదేవి, జ్యోతిరాణి, సుజాత, రహ్మద్‌బేగం, జాగృతి కోకన్వీనర్ అమ్మ అశోక్ పాల్గొన్నారు.

సినిమాలు

● **పరకాల**
జయ డీలక్స్ : జయ జానకీ నాయక
కాకతీయ : నేనే రాజు నేనే మంత్రి
నటరాజ్ : నక్షత్రం

● **నర్సంపేట**
రాంరాజ్: : నక్షత్రం
జయశ్రీ : ఫిదా
అరవింద : గౌతమ్‌నంద

దినఫలాలు

అదృష్టసంఖ్యలు: 5,7



మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులకు అడ్మిషన్లు లభిస్తాయి. ఫలితాలు ఉల్లాసం కలిగిస్తాయి. సోదరీ, సోదరుల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. ఒక సమాచారం ఉల్లాసం కలిగిస్తుంది. ప్రేమలు ఫలిస్తాయి.



వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఇల్లు, స్థల సేకరణ ప్రయత్నాలు ఫలిస్తాయి. అనుకున్న డబ్బు సకాలంలో చేతికి అందుతుంది. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.



మిథునరాశి: (మే21-జూన్21): విద్యాసంస్థల్లో ప్రవేశంపై ఒక నిర్ణయానికి వస్తారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం. వాహనాల కొనుగోలుకు అనుకూల సమయం. కీలకమైన మెయిల్స్, పత్రాలు అందుకుంటారు. కొత్త పరిచయాలు ఏర్పడతాయి.



కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక వ్యవహారాలకు సంబంధించిన ఒత్తిడి తగ్గుతుంది. వేడుకలు, శుభకార్యాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఫొటోగ్రఫీ, గ్రానైట్, గ్రాఫిక్స్, రచనా రంగాల వారికి ప్రోత్సాహకరం.



సింహరాశి:(జూలై24-ఆగస్ట్23): పొదుపు పథకాలు, పెట్టుబడులపై దృష్టి సారిస్తారు. శుభకార్యాలు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సహకార సంఘాలు, బ్యాంకులతో పనులు పూర్తవుతాయి. బృంద కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషిస్తారు.



కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): ప్రముఖులను కలుసుకుంటారు. వృత్తి, వ్యాపారాల్లో గత అనుభవంతో లక్ష్యాలు సాధిస్తారు. సినీ, రాజకీయ, ప్రభుత్వ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.




తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వివాహాది శుభకార్యాలు, సమావేశాల్లో కీలకపాత్ర పోషిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు, ప్రణాళికలు అమలు చేస్తారు. బంధుమిత్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.



వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రుణాలు, పెట్టుబడుల విషయంలో పెద్దల సహకారం లభిస్తుంది. అదనపు ఆదాయం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. రుణాలు మంజూరవుతాయి. ఇంక్రిమెంట్లు లభిస్తాయి. సంస్మరణల్లో పాల్గొంటారు.



ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. స్పెక్యులేషన్లు లాభిస్తాయి. ప్రియతముల నుంచి శుభ సందేశాలు అందుకుంటారు. రక్షణ, న్యాయ రంగాల వారికి శుభప్రదం.



మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వ్యవసాయం, వ్యాపార రంగంలోని వారికి నిధులు సర్దుబాటవుతాయి. సహోద్యోగుల ఆంతరంగిక విషయాలు చర్చకు వస్తాయి. విందు, వినోదాలతో ఉల్లాసంగా గడుపుతారు. ఉద్యోగుల నియామకాలకు అనుకూలం.



కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రేమానుబంధాలు బలపడతాయి. చిన్నారులు, ప్రియతముల విషయాల్లో శుభ పరిణామాలు సంభవం. పెట్టుబడులు లాభిస్తాయి. వివాహాది, శుభకార్యాల్లో పాల్గొంటారు. సంకల్పం నెరవేరుతుంది.



మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): గృహారంభ, ప్రవేశాలకు అనుకూలం. వేడుకలకు ఏర్పాట్లు చేస్తారు. సీట్లు, స్థలం మార్పు కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. చేపట్టిన పనులు పట్టుదలతో పూర్తిచేస్తారు.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ప్రపంచ వారసత్వ సంపదను కాపాడుకోవాలి

రామప్పకు యునెస్కో గుర్తింపు కోసం నివేదిక

కాకతీయ హెరిటేజ్ ట్రస్టీ, ఇన్‌టాక్ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారావు



విందు భోజనంలో అధికారులతో కలెక్టర్, ప్రొఫెసర్ పాండురంగారావు

వెంకటాపురం(రామప్ప) : ప్రపంచ వారసత్వ సంపదను కాపాడుకోవాలని కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్, ఇన్‌టాక్ కన్వీనర్ ప్రొఫెసర్ పాండురంగారావు అన్నారు. మంగళవారం రామప్ప దేవాలయాన్ని సందర్శించిన ఆయన మాట్లాడారు. రామప్ప దేవాలయాన్ని యునెస్కో గుర్తింపు కోసం గతంలో నివేదిక పంపించడం జరిగిందని, మరోసారి పూర్తిస్థాయి నివేదికను పంపించేందుకు అమెరికాకు చెందిన ప్రొఫెసర్ ఫిలిప్ బీ వ్యాగనర్ ఢిల్లీలోని జైన్ యూనివర్సిటీకి చెందిన చూడామణి నందగోపాల్ ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో నివేదికను తయారుచేయడం జరుగుతోందన్నారు. దీనిని ఈనెల 17న హైదరాబాద్‌లో జరిగే సమావేశంలో సమీక్షించిన తర్వాత యునెస్కో గుర్తింపు కోసం పంపిస్తామన్నారు. అద్భుత శిల్పకళ సంపద కలిగిన రామప్పకు యునెస్కో గుర్తింపు వస్తే పర్యాటకంగా మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఆయన వెంట రాష్ట్ర పురావస్తుశాఖ రిటైర్డ్ ఉపసంచాలకుడు రంగాచార్యులు, విజయ, ఫొటోగ్రాఫర్ రాహుల్, సౌమ్యచౌహాన్ తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌తో చర్చించిన పాండురంగారావు

స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ ఆకునూరి మురళి వివిధ శాఖల అధికారులకు విందు ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా రిటైర్డ్ ప్రొఫెసర్ పాండురంగారావు కలెక్టర్‌తో రామప్ప యునెస్కో గుర్తింపుపై చర్చించారు. రామప్ప అభివృద్ధికి అన్నివిధాలుగా సహకరిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సబ్ కలెక్టర్ వీపీ.గౌతమ్, ఎస్పీ భాస్కరన్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

రెండోసారి హరితమిత్ర అవార్డును అందుకున్న 'పెద్ది'



హైదరాబాద్‌లో ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా అవార్డును అందుకుంటున్న పెద్ది

నర్సంపేట(వరంగల్ రూరల్ జిల్లా) : హైదరాబాద్‌లో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర సివిల్ సప్లయీ కార్పొరేషన్ ఛైర్మన్, టీఆర్ఎస్ నర్సంపేట నియోజకవర్గ ఇన్‌చార్జి పెద్ది సుదర్శన్‌రెడ్డి హరితమిత్ర అవార్డును రెండోసారి ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా అందుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం మొదటి, రెండో విడతల్లో నర్సంపేట నియోజకవర్గంలో 2కోట్ల మొక్కలను నాటి రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో నిలిపేలా పెద్ది కృషి చేశారు. హరితహారంలో అత్యధికంగా మొక్కలు నాటినందుకు గాను 2016-17 సంవత్సరాల్లో రెండు పర్యాయాలు హరితమిత్ర అవార్డుకు పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఎంపిక చేశారు. సీఎం కేసీఆర్ చేతుల మీదుగా అవార్డు కింద నగదు పారితోషికంతో పాటు సర్టిఫికెట్, షీల్డ్‌ను అందుకున్నారు.

నర్సంపేటలో సంబరాలు...

పెద్ది సుదర్శన్‌రెడ్డి రెండో సారి హరితమిత్ర అవార్డు అందుకోవడాన్ని హర్షిస్తూ నర్సంపేటలో టీఆర్ఎస్ ప్రతినిధులు, నాయకులు మంగళవారం మొక్కలు, మిఠాయిలను పంచారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ నాయిని నర్సయ్య, టీఆర్ఎస్ నాయకులు పుట్టపాక కుమారస్వామి, మల్యాల రమేష్, మంద ప్రకాశ్, వేముల సాంబయ్యగౌడ్, బైరి మురళి, పాలడుగుల రమేష్, ఎస్‌కే ఇర్ఫాన్, ఠాకూర్ నాగరాజ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సిరికొండ ప్రశాంత్ జన్మదిన వేడుకలు



మొగుళ్లపల్లిలో కేకు కట్ చేస్తున్న ఎంపీపీ విజయలక్ష్మి

మొగుళ్లపల్లి(జయశంకర్ జిల్లా): జయశంకర్ జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని టీఆర్ఎస్ కార్యాలయంలో మండలశాఖ ఆధ్వర్యంలో మంగళవారం టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సిరికొండ ప్రశాంత్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు కేక్‌కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నల్లభీం విజయలక్ష్మిమల్లయ్య, పార్టీ మండల అధ్యక్షుడు బల్గూరి తిరుపతిరావు, జిల్లానాయకుడు చదువు అన్నారెడ్డి, వైస్ ఎంపీపీ చిలుకూరి రాజిరెడ్డి, దుబ్యాల ఎంపీటీసీ రాజేశం, నాయకులు ఆకుతోట కుమారస్వామి, మోరె జయపాల్‌రెడ్డి, ఎర్రబెల్లి పున్నంచందర్, తిప్పిరెడ్డి కృష్ణారెడ్డి, బత్తిని శంకరయ్య, బొడ్డిరెడ్డి కృష్ణారెడ్డి, వేముల కిరణ్, శివకుమార్, సురేందర్, రవి తదితరులు పాల్గొన్నారు.

కురవి వీరభద్రుడి సన్నిధిలో బీపీ ఆచార్య

ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి



పూజలు చేస్తున్న బీపీ ఆచార్య, మహబూబాబాద్ కలెక్టర్ ప్రీతిమీనా

కురవి(మహబూబాబాద్ జిల్లా): మహబూబాబాద్ జిల్లా కురవి శ్రీ వీరభద్రస్వామి దేవాలయంలో తెలంగాణ ప్రభుత్వ ప్రణాళిక సంఘం ముఖ్య కార్యదర్శి బీపీ ఆచార్య మంగళవారం ప్రత్యేక పూజలు జరిపారు. స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొనడానికి జిల్లా కేంద్రానికి వచ్చిన ఆయన వీరభద్రస్వామి దర్శనార్థం కురవి ఆలయానికి విచ్చేశారు. ఆయనకు ఆలయ అర్చకులు, అధికారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం ఆచార్య వీరభద్రస్వామి, భద్రకాళి ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయనకు దేవాలయ ఈవో రాజేంద్రం వీరభద్రస్వామి చిత్రపటాన్ని జ్ఞాపికగా అందించారు.

కలెక్టర్‌గా నాడు...

బీపీ ఆచార్య ఉమ్మడి వరంగల్ జిల్లా కలెక్టర్‌గా పనిచేసిన 90వ దశకంలో తరచుగా కురవి వీరభద్రస్వామిని దర్శించుకునే వారు. దాదాపు 25 ఏళ్ల తర్వాత తిరిగి వీరభద్రస్వామి ఆలయానికి వచ్చి ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీరభద్రస్వామిని తలచుకుని ఏ కోరిక కోరుకున్నా ఫలిస్తుందని, వీరభద్రుడు భక్తులకు కొంగుబంగారమని వ్యాఖ్యానించారు. కార్యక్రమంలో కలెక్టర్ ప్రీతిమీనా, జేసీ దామోదర్‌రెడ్డి, ఆర్డీవో భాస్కర్‌రావు, తహసీల్దార్ జన్ను సంజీవ, డీటీ శేషగిరిస్వామి, ఆర్ఐ ఫిరోజ్ పాల్గొన్నారు.

పుష్పయాగాన్ని ప్రారంభించిన ఆచార్య..

కేసముద్రం : మండలంలోని తాళ్లపూసపల్లిలోని శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయంలో ప్రణాళిక శాఖ కార్యదర్శి బీపీ ఆచార్య పుష్పయాగాన్ని ప్రారంభించారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

స్వాతంత్ర్య వేడుకల్లో అపశ్రుతులు

ఇనుగుర్తి హైస్కూల్లో తిరగబడిన జెండా

నర్సింహులగూడెంలో కొద్ది నిమిషాలకే తొలగింపు



ఇనుగుర్తి జడ్పీహైస్కూల్లో తలకిందులుగా ఎగురవేసిన జెండా



కాట్రపల్లి జెల్లెల్లతండా పాఠశాలలో కిందికి జారిన జెండా

కేసముద్రం(మహబూబాబాద్ జిల్లా) : మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలు పాఠశాలల్లో జెండా ఆవిష్కరణలో అపశ్రుతులు దొర్లాయి. ఇనుగుర్తి జడ్పీహైస్కూల్లో జాతీయ జెండాను తలకిందులుగా ఎగురవేశారు. తొలుత జెండా తలకిందులుగా ఉందనే విషయాన్ని ఎవరూ గమనించలేదు. అనంతరం జెండా తలకిందులుగా ఉన్న విషయాన్ని అక్కడకు వచ్చిన వారిలో ఒకరు గుర్తించి నిర్వాహకులకు తెలపడంతో వెంటనే కిందికి దింపి సక్రమంగా ఎగురవేశారు.

అలాగే మండలంలోని పెనుగొండ శివారు నర్సింహులగూడెం ప్రాథమిక పాఠశాలలో ఉదయం ఎగురవేసిన జెండా కొద్ది నిమిషాలకే తొలగించారు. 10.30 గంటల ప్రాంతంలో వెళ్లిన విలేకరులకు జెండా గద్దె ఖాళీగా ఉంది. జెండాను బీరువాలో దాచిపెట్టగా కర్ర మాత్రం పాఠశాల గదిలో పెట్టారు. జెండాను ఎగురవేసి సాయంత్రం అవనతం చేయాల్సిన ఉపాధ్యాయులు అప్‌అండ్‌డౌన్ హడావిడిలో ముందే తొలగించడంపై నిరసనలు వ్యక్తమవుతున్నాయి.

కాట్రపల్లి జెల్లెల్లతండా ప్రాథమిక పాఠశాలలో ఎగురవేసిన జెండా మధ్యాహ్నం వరకే కిందకు జారింది. విషయం తెలుసుకున్న నిర్వాహకులు వెంటనే జెండాను సరిచేశారు.

విద్యుదాఘాతంతో ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ మృతి

వేడుకల్లో వాహనాన్ని వెనక్కి తీస్తుండగా ఘటన



మృతి చెందిన డ్రైవర్ రమేష్

తొర్రూరు(మహబూబాబాద్ జిల్లా): స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల రోజున మహబూబాబాద్ జిల్లా తొర్రూరు డివిజన్‌కేంద్రంలో మంగళవారం ఓ ప్రైవేట్ స్కూల్ బస్సు డ్రైవర్ విద్యుదాఘాతంతో మృతిచెందాడు. తొర్రూరు ఎస్సై డి.రమణమూర్తి కథనం ప్రకారం..

జిల్లాలోని నర్సింహులపేట మండల కేంద్రానికి చెందిన మొగులగాని రమేష్ (39) తొర్రూరులో ఓ ప్రైవేట్ పాఠశాలలో బస్సు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆర్డీవో ఆధ్వర్యంలో నిర్వహించే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సోషల్ వెల్ఫేర్ పాఠశాల నుంచి విద్యార్థులను తీసుకురావడానికి వెళ్లిన బస్సు వెనక్కి మరలుతున్న క్రమంలో సమీపంలోని హైటెన్షన్ విద్యుత్ వైర్లు నేలకు వాలిఉండడంతో బస్సుకు తగిలాయి. దీంతో విద్యుదాఘాతంతో డ్రైవర్ రమేష్ కిందపడిపోయాడు. గమనించిన స్థానికులు ఆటో ద్వారా అతన్ని సమీపంలోని క్లస్టర్ ఆస్పత్రికి తరలించగా వైద్యులు ప్రాథమిక చికిత్స నిర్వహించారు. రమేష్ పరిస్థితి విషమంగా ఉండడంతో హన్మకొండలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి భార్య సరిత ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి ఇద్దరు కుమారులు ఉన్నారు.



ఎంపీ కవిత, తదితరులు



గోల్కొండ కోటలో వేడుకకు హాజరైన ప్రముఖులు



జాతీయ జెండాకు సెల్యూట్ చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్



ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్



రాజీవ్ శర్మ, సీపీ మహేందర్ రెడ్డి తదితరులు



వేదికపై ప్రసంగిస్తున్న సీఎం కేసీఆర్, చిత్రంలో డీజీపీ అనురాగ్ శర్మ, చీఫ్ సెక్రటరీ ఎస్‌పీ సింగ్

జెండా ఊంచా రహే హమారా..

గోల్కొండలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు



చారిత్రక గోల్కొండ కోటలో స్వాతంత్ర్య వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ముఖ్యమంత్రి కే. చంద్రశేఖరరావు జెండావిష్కరణ చేశారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, పలు విభాగాల అధిపతులు ఈ వేడుకకు హాజరయ్యారు.







గోల్కొండ కోటలో స్వాతంత్ర్య దినోత్సవానికి హాజరైన పలు విభాగాల అధిపతులు, ఎంపీలు జితేందర్ రెడ్డి, కేశవరావు, కేంద్ర మంత్రి దత్తాత్రేయ తదితరులు



విశిష్ట సేవా పురస్కారాలు సాధించిన ఐపీఎస్ అధికారులు సీవీ ఆనంద్, ప్రవీణ్‌కుమార్, వాకాటి కరుణ, ఎండీ షఫీవుల్లా, ఇతర అధికారులు





ఎర్రబెల్లి దయాకర్‌రావు, వినోద్, ఘంటా చక్రపాణి తదితరులు

గవిచర్లలో గీత కార్మికుడికి తీవ్ర గాయాలు

సంగెం : మండలంలోని గవిచర్లకు చెందిన గీత కార్మికుడు గడ్డం వెంకటేశ్వర్లు తాటిచెట్టు పైనుంచిపడి గాయాలయ్యాయి. రోజు మాదిరిగానే సోమవారం సాయంత్రం తాటిచెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తు కింద పడటంతో తీవ్ర గాయాలయ్యాయి. దీంతో వెంకటేశ్వర్లును చికిత్స నిమిత్తం ఎంజీఎంకు తరలించారు. కాగా, నిరుపేద కుటుంబానికి చెందిన గీత కార్మికుడిని ప్రభుత్వం అదుకోవాలని తోటికార్మికులు కోరుతున్నారు.

నేడు రేషన్ డీలర్లకు శిక్షణ

సంగెం : జిల్లాలోని రేషన్ డీలర్లకు ఈ-పాస్‌పై శిక్షణ ఏర్పాటు చేసినట్లు జిల్లా డీఎస్‌వో పీటర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో బుధవారం ఉదయం10-30గంటలనుంచి మధ్యాహ్నం 1గంట వరకు వర్ధన్నపేట, పర్వతగిరి మండలాలకు చెందిన రేషన్ డీలర్లకు, మధ్యాహ్నం 1.30 నుంచి సాయంత్రం 5గంటల వరకు సంగెం, గీసుకొండ, రాయపర్తి మండలాల డీలర్లకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. డీలర్లు తమ వెంట నామినీని తీసుకరావాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఆయా మండలాలకు చెందిన తహసీల్దార్‌లు, డిప్యూటీ తహసీల్దార్‌లు, గిర్దావర్‌లు, కంప్యూటర్ ఆపరేటర్లు హాజరు కావాలని పీటరు సూచించారు.

వరికోల్‌లో వృద్ధులకు పండ్ల పంపిణీ

పరకాల రూరల్ : మండలంలోని వరికోల్‌కు చెందిన టీఆర్ఎస్ సీనియర్ నాయకులు పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని సర్పంచ్ చంద లతకుమారస్వామి ఆధ్వర్యంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం పాఠశాల ఆవరణంలో, చెరువు గట్టుపై రోడ్డుకు ఇరువైపుల మామిడి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి శ్రీనివాస్‌రెడ్డి కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీటీసీ కొంరయ్య, ఉపసర్పంచ్‌గూడ లక్ష్మణ్, టీఆర్ఎస్ గ్రామపార్టీ అధ్యక్షుడు పి.రమేష్, ప్రధాన కార్యదర్శి దైగ రాజు, పింగిళి సురేందర్‌రెడ్డి, అల్లం రవీందర్ రెడ్డి, అల్లం మాధవరెడ్డి, పోచంపల్లి శివారెడ్డి, మురళి, బుజంగరావు, గ్రామస్థులు పాల్గొన్నారు.

'కాంగ్రెస్‌కు బంగారు భవిష్యత్తు ఉంది'

ఆత్మకూరు : తెలంగాణ రాష్ట్రాన్నిచ్చిన కాంగ్రెస్ పార్టీకి బంగారు భవిష్యత్తు ఉందని పరకాల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి ఇనగాల వెంకట్రాంరెడ్డి అన్నారు. ఆత్మకూరులో పాతబస్టాండ్ నుంచి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం జడ్పీటీసీ లేతాకుల సంజీవరెడ్డి కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో కలిసి బైక్ ఆయన ర్యాలీ వాడవాడల నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, నాయకులు పార్టీ బలోపేతం కోసం ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమాలను నిర్వహించేందుకు సిద్ధమవుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువ నేత రాహూల్‌గాంధీ యువసేన రాష్ట్ర నాయకులు పర్వతగిరి రాజు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పైండ్ల కిరణ్, బాషబోయిన సదానందం, బయ్య పైడి కల్యాణ్, డాక్టర్ పైడి పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

సంగెం :మండలంలోని వెంటాపూరం గ్రామానికి చెందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు న్యాల అయిలయ్య (58) మృతి చెందగా పార్టీ పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జి ఇనుగాల వెంట్రామ్‌రెడ్డి మృత కుటుంబాన్ని మంగళవారం పరామర్శించారు. ఆయన వెంటమండల యువజన నాయకుడు మునుకుంట్ల కోటేశ్వర్, మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లుతోపాటు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

గీసుగొండ : మండలంలోని కొమ్మాల వద్ద వరంగల్-నర్సంపేట ప్రధాన రహదారిపై మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో దొగ్గొండి మండలం మధిరకు చెందిన లొల్లాటి రాజు (38)కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. రాజు ద్విచక్ర వాహనంపై నర్సంపేటకు వెళుతుండగా నర్సంపేట నుంచి వరంగల్ వైపు వస్తున్న కారు ఎదురెదురుగా ఢీకొన్నాయి. దీంతో ద్విచక్ర వాహనంపై నుంచి పడిపోయిన రాజుకు తీవ్ర గాయాలుకాగా 108ద్వారా ఎంజీఎంకు తరలించారు. రాజు పరిస్థితి విషమంగా ఉండటంతో ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించారు. కాగా, కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు.



గీసుగొండలో జాతీయజెండాకు వందనం చేస్తున్న ఎంపీపీ కళావతి



పరకాలలో కొబ్బరికాయ కొడుతున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి

వాడవాడలా పంద్రాగస్టు వేడుకలు

పరకాల : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పరకాల పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. పరకాలలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. ఎందరో మహానుభావుల త్యాగాల ఫలితంగానే నేటి స్వాతంత్ర్య దినోత్సవమని కొనియాడారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ హరికృష్ణ, నగర పంచాయతీ, అమరధామంలో నగర పంచాయతీ చైర్మన్ రాజభద్రయ్య జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పాడి కల్పనాదేవి, ఎంపీపీ నేతాని సులోచన, నగర పంచాయతీ కమిషనర్ రాజేశ్వర్, కౌన్సిలర్లు ఆర్‌పీ జయంత్‌లాల్, బండి రమాదేవి, రాణి, అల్లె దశరథం, బొచ్చు దిలీప్, వేణు, దేవేందర్, మడికొండ సంపత్‌కుమార్, గోపీ పాల్గొన్నారు.

- గ్రంథాలయ శాఖ ఆధ్వర్యంలో జిల్లా గ్రంథాలయాల సంస్థ అధ్యక్షుడు వినయ్ పాల్గొని జెండాను ఆవిష్కరించారు.

కాంగ్రెస్ ఆధ్వర్యంలో..

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇన్‌చార్జి ఇనుగాల వెంకట్రాంరెడ్డి జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో నాయకులు నలుబాల కిష్టయ్య, పసుల రమేష్, బండి సారంగపాణి, మడికొండ సంపత్‌కుమార్, ఒంటేరు సారయ్య, పోరండ్ల సంతోష్ పాల్గొన్నారు.

పులిగిల్లలో..

పరకాల రూరల్ : పులిగిల్లలో లోక్‌జన శక్తి పార్టీ ఆధ్వర్యంలో జెండా పండగను నిర్వహించుకున్నారు. జిల్లా అధ్యక్షుడు దొంగరి కిరణ్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు అందాసి రాజయ్య, పరకాల నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీరాములు, పట్టణ అధ్యక్షుడు సందీప్, చిరంజీవి, విద్యార్థులు పాల్గొన్నారు. మల్లక్కపేటలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ రాజలక్ష్మి జెండా ఆవిష్కరించారు. అనంతరం విద్యార్థులకు దేశ నాయకుల చరిత్రను వివరించారు.

సమరయోధుల సంఘం ఆధ్వర్యంలో..

స్వాతంత్ర్య సమరయోధుల సంఘం పరకాల శాఖ ఆధ్వర్యంలో స్థానిక సమరయోధుల వారసుల భవనంలో జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్వాత్రంత్ర్య సమరయోధుల వారసులు, ఆ సంఘం అధ్యక్షుడు బాసాని మురహరి, డాక్టర్ పింగిళి విజయపాల్‌రెడ్డి, డాక్టర్ మంత్రి కాశయ్య పాల్గొన్నారు. పట్టణంలోని ధ్యాన్‌చంద్ హాకీక్లబ్‌లో జెండాను క్లబ్ అధ్యక్షుడు బండి సారంగపాణి ఎగురవేశారు.

ఆత్మకూరులో..

ఆత్మకూరు : ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ మల్లికార్జున్, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ వెంకన్న, పోలీసుస్టేషన్‌లో సీఐ శ్రీనివాస్, వ్యవసాయ సహకార సంఘాల్లో చైర్మన్ సుధాకర్‌రెడ్డి, రఘునాథరావు, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పరకాల కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌చార్జి వెంకట్రాంరెడ్డి, బీజేపీ కార్యాలయంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ రేష్మా, హైస్కూల్‌లో హెచ్ఎం కర్ర శ్రీనివాస్‌రెడ్డి, ఆత్మకూరు మార్కెట్‌లో మార్కెట్ చైర్మన్ బండి రజినీకుమార్ జెండాలను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ లేతాకుల సంజీవరెడ్డి, వైస్ ఎంపీపీ జనగాం శ్రీలత, టీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు కానుగంటి సంపత్‌కుమార్, కాంతాల కేశవరెడ్డి, బీజేపీ మండల అధ్యక్ష, కార్యదర్శిలు పింగిళి రాజిరెడ్డి, మార్త రంజిత్ కుమార్, టీడీపీ మండల అధ్యక్షుడు ఇర్వడ్ల సదానందం పాల్గొన్నారు.

దామెరలో..

దామెర : మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ సరోజినీదేవి జెండాను ఆవిష్కరించారు. బీజేపీ మండలాధ్యక్షుడు శ్రీరాంరెడ్డి పాల్గొన్నారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బి.సరిత, పీహెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్ కె.శ్రీనివాస్, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా సైన్స్ ఆఫీసర్ కట్ల శ్రీనివాస్ఎండాను ఎగుర వేశారు. జాగృతి మండల కన్వీనర్ గురిగె కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఎస్సీ హాస్టల్ విద్యార్థులకు సీలింగ్ ఫ్యాన్లు పంపిణీ చేశారు. ల్యాదెల్లలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ పెసరు విజయచందర్‌రెడ్డి పాల్గొని విద్యార్థుల సౌకర్యార్థం డిజిటల్ ప్రొజెక్టర్ బహూకరించారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు ఎడ్ల అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

గీసుగొండలో..

గీసుగొండ : మండలంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ కళావతి, తహసీల్దార్ కార్యాయలంలో తహసీల్దార్ శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయంలో సంస్థ కార్యదర్శి శ్రీమతి, శాయంపేట హైస్కూల్‌లో ఎంఈవో సుజన్‌తేజ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రామకృష్ణగౌడ్, బీసీ బాలుర హాస్టల్‌లో హెచ్‌డబ్ల్యువో రవీందర్‌రెడ్డి, పీహెచ్‌సీలో డాక్టర్ సౌజన్య, వెటర్నరీ హాస్పిటల్‌లో డాక్టర్ రమేష్, ఊకల్ పీఏసీఎస్‌లో చైర్మన్ కక్కెర్ల శ్రీనివాస్, గీసుగొండ పీఏసీఎస్ చైర్మన్ కోల రాము, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అశోక్ కుమార్, మోడల్ స్కూల్‌లో ప్రిన్సిపాల్ నాగేశ్వర్‌రావు, కేజీబీవీలో స్పెషల్ ఆఫీసర్ పాలకుర్తి హిమబిందు, ఆయా గ్రామపంచాయతీల్లో సర్పంచ్‌లు, హెచ్ఎంలు జెండాలను ఆవిష్కరించారు.

సంగెంలో..

సంగెం : మండలంలో ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాలను ఎగుర వేశారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ బొమ్మాల కట్టయ్య, తహసిల్ కార్యాలయంలో తహసీల్దార్ సత్యనారాయణ, పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సై రమేశ్ బాబు, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీకాంత్‌రెడ్డి, ఐకేపీ కార్యాలయంలో ఏపీఎం కిషన్, సంగెం సొసైటీలో చెర్మన్ కిషన్‌నాయక్, కస్తూర్బా బాలికల విద్యాలయంలో ప్రత్యేకాధికారి నీలిమా, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం రవీందర్, పీహెచ్‌సీలో మెడికల్ ఆఫీసర్ సుధీర్, గవిచర్ల మోడల్ స్కూలులో ప్రిన్సిపాల్ రహేమాన్ ముజుపర్, కాపులకనపర్తి సొసైటీలో చెర్మన్ అచ్చరామన్న, లోహిత ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఎంఈవో బ్రహ్మయ్య, రాంచంద్రాపురంలోని కాకతీయ ఉన్నత పాఠశాలలో ప్రిన్సిపాల్ దిలీప్‌రావు, సంగెంలోని రవిచంద్ర ఉన్నతపాఠశాలలో క్రాంతి, మొండ్రాయి సిద్ధార్థ ఉన్నత పాఠశాలలో సుధాకర్, రత్నా పాఠశాలలో వెంకటేశ్వర్లు, తీగరాజుపల్లి ఆదర్శ ఉన్నత పాఠశాలలో అంజన్‌రావు పతాకావిష్కరణ చేశారు.



సంగెం తహసీల్దార్ కార్యాలయంలో పతాకాన్ని ఎగుర వేస్తున్న తహసీల్దార్ సత్యనారాయణ



పరకాలను జిల్లాగా ఏర్పాటు చేయాలని ఎమ్మెల్సీ పల్లాకు వినతిపత్రాన్ని అందిస్తున్న బీజేపీ నేతలు

కలెక్టరేట్‌ను ఏర్పాటు చేయాలి : బీజేపీ

పరకాల : పరకాలను అమరవీరుల జిల్లాగా ఏర్పాటు చేయాలని బీజేపీ, అఖిలపక్ష నాయకులు అన్నారు. మంగళవారం హన్మకొండలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి పరకాలను జిల్లా కేంద్రంగా ఏర్పాటు చేయాలని కోరుతూ బీజేపీ, అఖిలపక్ష నాయకులు వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరకాల కేంద్రంగా మరో జలియన్‌వాలాబాగ్ ఉదాంతం 1947సెప్టెంబర్ 3న పరకాలలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తుండగా 1500 జనసమూహంపై నిజాం ప్రభుత్వ పోలీసు బలగాలు తూటాల వర్షం కురిపించి 150మందిని బలిగొన్నారని తర్వాత హైదరాబాద్ స్థానం నిజాం నుంచి విముక్తి జరిగి భారత్‌లో విలీనమైందని అన్నారు. ఎన్నో పోరాటాల అనంతరం ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంగా అవతరించి అమరవీరుల జిల్లాగా ఏర్పాటు చేయకపోవడం శోచనీయమని అన్నారు. చిరకాలపు ఆకాంక్ష అయినటువంటి మొగుళ్ళపల్లి, చిట్యాల, రేగొండ మండలాలతో కూడిన రెవెన్యూ డివిజన్‌గా చేయాలని తమ వాదనఅని ఇప్పటికైనా పరకాలపై రాష్ట్ర సీఎం స్పందించాలని వారు కోరారు. కార్యక్రమంలో బీజేపీ, అఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

గుండెల నిండుగా.. జెండా పండుగ


భూపాలపల్లిలో వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేస్తున్న స్పీకర్, అధికారులు


ఆకట్టుకున్న విద్యార్థినుల నృత్య ప్రదర్శన


హన్మకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన వరంగల్ అర్బన్ జిల్లా స్వాతంత్ర్య దినోత్సవాల్లో జాతీయ నాయకుల వేషధారణలో విద్యార్థులు


స్వాతంత్ర్య సమరయోధులను ఆప్యాయంగా పలకరిస్తున్న డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి


హన్మకొండ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో గౌరవ వందనం స్వీకరిస్తున్న డిప్యూటీ సీఎం కడియం


జనగామలో గౌరవ వందనం స్వీకరిస్తున్న ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు, కలెక్టర్ శ్రీదేవసేన

వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.. 'జనగణమన' గేయాలాపన విని ప్రతీ భారతీయుడి మది పులకరించింది.. ఉమ్మడి వరంగల్ జిల్లావ్యాప్తంగా స్వాతంత్ర్య దినోత్సవాలు ఘనంగా జరిగాయి. వరంగల్ అర్బన్ జిల్లాలో డిప్యూటీ సీఎం కడియం శ్రీహరి, రూరల్ జిల్లాలో విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, మహబూబాబాద్ జిల్లాలో రాష్ట్ర ప్రణాళికా విభాగం ప్రత్యేక కార్యదర్శి బీపీ ఆచార్య, జయశంకర్ జిల్లాలో స్పీకర్ మధుసూదనాచారి, జనగామ జిల్లాలో ప్రభుత్వ విప్ బోడకుంటి వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ జెండాను ఆవిష్కరించారు.. ఉత్తమ ఉద్యోగులకు పురస్కారాలను ప్రదానం చేశారు. అంతకుముందు పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈసందర్భంగా నిర్వహించిన శకటాల ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

- ఉమ్మడి జిల్లాలో వాడవాడలా మువ్వన్నెల జెండా రెపరెపలు
- జిల్లా కేంద్రాల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవాలు
- ఆకట్టుకున్న పోలీస్ పరేడ్, సాంస్కృతిక కార్యక్రమాలు
- ఉత్తమ ఉద్యోగులకు పురస్కారాల ప్రదానం


ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫుడ్‌స్టాల్‌లో సకినాల ప్యాకెట్‌ను పరిశీలిస్తున్న డిప్యూటీ సీఎం


హన్మకొండ జేఎన్ఎస్‌లో రూరల్ జిల్లా వేడుకల్లో వికలాంగులకు ట్రై సైకిళ్లు అందజేస్తున్న శాసనమండలి విప్ రాజేశ్వర్‌రెడ్డి, కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్, ఎమ్మెల్యే ధర్మారెడ్డి

భూపాలపల్లిలో పశువైద్యశాఖ ఆధ్వర్యంలో గొర్రెల పంపిణీ పథకంపై శకటం ప్రదర్శన




జనగామలో పోతురాజు వేషధారణలో విద్యార్థి


హన్మకొండ పోలీస్ పరేడ్ మైదానంలో పోలీసు కవాతు


హన్మకొండలో..


మహబూబాబాద్‌లో సాంస్కృతిక ప్రదర్శనతో అలరించిన హోలీ ఏంజెల్స్ విద్యార్థులను అభినందిస్తున్న బీపీ ఆచార్య, కలెక్టర్ ప్రీతిమీనా, ఎస్పీ కోటిరెడ్డి


భూపాలపల్లిలో అగ్నిమాపక సిబ్బంది విన్యాసం


మహబూబాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో స్వాతంత్ర్య దినోత్సవంలో విద్యార్థుల విన్యాసం


హన్మకొండలోని జేఎన్ఎస్‌లో వరంగల్ రూరల్ జిల్లా స్వాతంత్ర్య దినోత్సవాల్లో పోలీస్ పరేడ్


హన్మకొండ జేఎన్ఎస్‌లో రూరల్ జిల్లా వేడుకల్లో ఎలుకుర్తి పాఠశాల విద్యార్థుల విన్యాసం


భూపాలపల్లి పరేడ్ గ్రౌండ్‌లో అతిపెద్ద జాతీయ జెండాను ప్రదర్శిస్తున్న దృశ్యం


జనగామలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు

KIND : JLHJMOCE :: BEST : ------

పోలిక పరీక్ష

మోడల్ - 2

1. GAME: EmAg :: PLAY : -------
ఎ) YaLp బి) YAlp సి) yalP డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: Game పదాన్ని అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తదుపరి చిన్న అక్షరం విధానంలో రాశారు. అలాగే PLAYను అపసవ్య దిశలో మొదట పెద్ద అక్షరం, తరవాత చిన్న అక్షరం రాస్తే YaLp సమాధానమవుతుంది.

2. RENT: UOFS :: SOFT : --------
ఎ) UHQT బి) VGQT సి) UGPT డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: RENTకు+1 చేస్తే R +1 = S, E+1 =F, N + 1 = O, T+ 1 = U అంటే SFOU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UOFS అయింది. అలాగే SOFT కు +1 చేస్తే తదుపరి అక్షరాలు S+ 1 = T, O + 1 = P, F + 1 = G, T + 1 = U, అంటే TPGU. దీనిని రివర్స్ ఆర్డర్‌లో రాస్తే UGPT సమాధానమవుతుంది.

3. KIND : JLHJMOCE :: BEST : ------
ఎ) ACDERSTU బి) ACDFRTSU
సి) AFCDRSTU డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: K కు వెనక, తదుపరి అక్షరాలు J L
I కు వెనక, తదుపరి అక్షరాలు H J
N కు వెనక, తదుపరి అక్షరాలు M O
D కు వెనక, తదుపరి అక్షరాలు C E
వీటిని వరసగా రాస్తే JLHJMOCE
అలాగే BEST లోని ప్రతి అక్షరానికి వెనక, తదుపరి అక్షరాలు రాస్తే ACDFRTSU సమాధానమవుతుంది.

4. FOUND: ENTMC :: GIVEN : -----
ఎ) FHUDM బి) EGVCM
సి) FHVCM డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: FOUND పదంలోని ప్రతి అక్షరానికి -1 చేయాలి. అంటే అక్షరం వెనక అక్షరం రాయగా
F-1= E, O-1= N, U-1 = T, N-1 = M, D- = C అంటే ENTMC
అలాగే GIVENలో ప్రతి అక్షరానికి - 1/వెనక అక్షరం రాస్తే
G - 1 = F, I - 1 = H, V - 1 = U, E - 1 = D, N - 1 = M
FHUDM సమాధానమవుతుంది.

5. SMILE : DKHLR :: EXIST : -------
ఎ) RSHWD బి) SRHWD
సి) RSHDW డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: SMILE పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాస్తే
S - 1= R, M- 1 = L, I - 1 = H, L- 1 = K, E - 1 = D
అంటే RLHKD దీనిని రివర్స్‌లో రాస్తే DKHLR అయింది. అలాగే EXIST పదంలోని ప్రతి అక్షరానికి వెనక అక్షరం రాసి తరవాత వాటిని రివర్స్‌లో రాస్తే SRHWD సమాధానమవుతుంది.

6. MAP : 30 :: AIM : --------
ఎ) 23 బి) 24 సి) 26 డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MAPలో M అంటే 13వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. P అంటే 16వ అక్షరం. 13+1+16= 30. అలాగే AIMలో A అంటే మొదటి అక్షరం, I అంటే 9వ అక్షరం, M అంటే 13వ అక్షరం కాబట్టి 1 + 9 + 13 = 23 సమాధానమవుతుంది.

7. EXAM: VCZN :: NOTE :-------
ఎ) MLGV బి) GLVM
సి) GLMV డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: సవ్యదిశలో ఐదో అక్షరం E
అపసవ్య దిశలో ఐదో అక్షరం V
సవ్యదిశలో 24వ అక్షరం X
అపసవ్యదిశలో 24వ అక్షరం C
సవ్యదిశలో మొదటి అక్షరం A
అపసవ్యదిశలో మొదటి అక్షరం Z
సవ్యదిశలో 13వ అక్షరం M
అపసవ్యదిశలో 13వ అక్షరం N
అలాగే NOTEకు అపసవ్యదిశలో ఆయా సంఖ్యల అక్షరాలు రాస్తే MLGV సమాధానమవుతుంది

8. CALM : 158 :: LONG: --------
ఎ) 130 బి) 148 సి) 120 డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ: అపసవ్యదిశలో 24 వ అక్షరం C
అపసవ్యదిశలో 26 వ అక్షరం A
అపసవ్యదిశలో 15 వ అక్షరం L
అపసవ్యదిశలో 14వ అక్షరం M
24 + 26 + 15 + 14 = 79. దీనికి రెట్టింపు 158
అలాగే LONG లోని అక్షరాలకు అపసవ్యదిశలో సంఖ్యలు వరసగా
15 + 12 + 13 + 20 = 60. దీనికి రెట్టింపు 120



Panditi Meenakshi Pavan
Senior Faculty

Competitive Exams Special

9. PARTNER: OBPUKFN :: CREATOR : --------
ఎ) BSCBNPQ బి) BSCBQPN
సి) BBCSPQN డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

16	1	18	20	14	15	18	3	18	5	1	20	15	18
P	A	R	T	N	E	R	C	R	E	A	T	O	R
-1	+1	-2	+1	-3	+1	-4	-1	+1	-2	+1	-3	+1	-4
O	B	P	U	K	F	N	B	S	C	B	Q	P	N
15	2	16	21	11	6	14	2	19	3	2	17	16	4

10. MISTAKE : IAEMSTK :: TEACHER: --------
ఎ) EAETCHR బి) TACHEER
సి) ACETEHE డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ: MISTAKE పదంలో అచ్చులకు (A, E, I, O, U) సంబంధించిన అక్షరాలను ముందుగా, తదుపరి మిగిలిన అక్షరాలు రాశారు. అలాగే TEACHER పదంలో అచ్చుల అక్షరాలు ముందుగా రాసి తరవాత మిగిలిన అక్షరాలు రాస్తే EAETCHR సమాధానమవుతుంది

11. COUSIN: NSOCUI :: REASON:--------
ఎ) NRSEAO బి) AESONR
సి) NSERAO డి) ఏదీకాదు
సమాధానం: సి
వివరణ:

1	2	3	4	5	6	6	4	2	1	3	5
C	O	U	S	I	N	N	S	O	C	U	I
1	2	3	4	5	6	6	4	2	1	3	5
R	E	A	S	O	N	N	S	E	R	A	O

12. KING : TMRP :: NIKE : ------
ఎ) PRVM బి) VPRM సి) PRMY d) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ: KING పదాన్ని రివర్స్‌లో రాస్తే GNIK ఇప్పుడు
సవ్య దిశలో ఏడో అక్షరం G
అపసవ్యదిశలో ఏడో అక్షరం T
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
ఇప్పుడు KING పదం TMRPగా మారింది
అలాగే NIKE పదాన్ని రివర్స్‌లో రాయగా EKIN వస్తుంది. ఇప్పుడు
సవ్యదిశలో 5వ అక్షరం E
అపసవ్యదిశలో 5వ అక్షరం V
సవ్యదిశలో 11వ అక్షరం K
అపసవ్యదిశలో 11వ అక్షరం P
సవ్యదిశలో 9వ అక్షరం I
అపసవ్యదిశలో 9వ అక్షరం R
సవ్యదిశలో 14వ అక్షరం N
అపసవ్యదిశలో 14వ అక్షరం M
కాబట్టి VPRM సమాధానమవుతుంది

13. EAR : 90 :: BIG : --------
ఎ) 126 బి) 128 సి) 104 డి) 118
సమాధానం: ఎ
వివరణ: EAR పదంలో వర్ణమాల ప్రకారం E అంటే 5వ అక్షరం. A అంటే మొదటి అక్షరం. R అంటే 18వ అక్షరం. 5, 1, 18 లను గుణించగా 90 వస్తుంది. అలాగే BIG పదంలో B అంటే 2వ అక్షరం, I అంటే 9వ అక్షరం, G అంటే 7వ అక్షరం. 2, 9, 7 లను గుణించగా 126 వస్తుంది. సమాధానం 126

14. SMILE : TOLPJ :: LAUGH : --------
ఎ) CKMMX బి) MCXKM
సి) CXKMM డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

19	13	9	12	5	12	1	21	7	8
S	M	I	L	E	L	A	U	G	H
+1	+2	+3	+4	+5	+1	+2	+3	+4	+5
T	O	L	P	J	M	C	X	K	M
20	15	12	16	10	13	3	24	11	13

15. ICE: HAB::BIG : -------
ఎ) AGD బి) DAG సి) GAD డి) ఏదీకాదు
సమాధానం: ఎ
వివరణ:

9	3	5	2	9	7
I	C	E	B	I	G
-1	-2	-3	-1	-2	-3
H	A	B	A	G	D
8	1	2	1	7	4

16. TABLE : UDGSN :: CHAIR: ----------
ఎ) DKERAG బి) DKFPA
సి) DKFPZ డి) ఏదీకాదు
సమాధానం: బి
వివరణ:

20	1	2	12	5	3	8	1	9	18
T	A	B	L	E	C	H	A	I	R
+1	+3	+5	+7	+9	+1	+3	+5	+7	+9
U	D	G	S	N	D	K	F	P	A
21	4	7	19	14	4	11	6	16	27

గమనిక: Z తరవాత A ను 27వ అక్షరంగా భావిస్తారు

మోడల్ - 3

సంఖ్యలతో పోలిక పరీక్ష

ఈ విభాగానికి సంబంధించిన ప్రశ్నల్లో ఒక అంకెను దానికి ఒక రకమైన సంబంధాన్ని ఇస్తారు. మరో అంకె ఇచ్చి ఆ అంకెకు కూడా అలాంటి సంబంధాన్నే తెలపమని అడుగుతారు.

1. 5: 125 :: 7: --------
ఎ) 348 బి) 369 సి) 343 డి) 386
సమాధానం: సి
వివరణ: 5కి ఘనం 125 అలాగే 7 కి ఘనం 343

2. 11: 132 :: 14 : --------
ఎ) 210 బి) 228 సి) 232 డి) 248
సమాధానం: ఎ
వివరణ: 11^2 + 11 = 121 + 11 = 132 అలాగే 14^2 + 14 = 196 + 14 = 210

3. 20:44:: 35: ----------
ఎ) 85 బి) 74 సి) 88 డి) 92
సమాధానం: బి
వివరణ: 20 x 2 +4 = 44 అలాగే 35 x 2 +4 = 74 సమాధానమవుతుంది

4. 5:120:: 8: --------
ఎ) 502 బి) 512 సి) 508 డి) 504
సమాధానం: డి
వివరణ: 5 ఘనం 5^3 - 5 = 125 - 5= 120 అలాగే 8^3 - 8= 512 - 8 = 504

5. 3:27 :: 5: --------
ఎ) 120 బి) 125 సి) 315 డి) 425
సమాధానం: బి
వివరణ: 27 అనేది 3కి ఘనం అలాగే 125 అనేది 5కి ఘనం

6. I + K : 60 :: L + T : ----------
ఎ) 96 బి) 99 సి) 105 డి) 120
సమాధానం: ఎ
వివరణ: I + K అంటే 9 + 11 = 20. 20x3 = 60
I అంటే 9వ అక్షరం, K అంటే 11 వ అక్షరం అలాగే
L + T అంటే 12 + 20 = 32. 32x 3= 96
L అంటే 12 వ అక్షరం, T అంటే 20 వ అక్షరం

7. 3: 81 :: 4 : ----------
ఎ) 196 బి) 240 సి) 128 డి) 256
సమాధానం: డి
వివరణ: 3 x 3 x3 x 3 = 81 అలాగే 4 x 4 x 4 x 4 = 256

ఉద్యోగాలు

ముంబై పోర్ట్ ట్రస్ట్

ముంబై పోర్ట్ ట్రస్ట్ స్పోర్ట్స్ క్లబ్ - స్పోర్ట్స్ ట్రైనీల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 56**
గేమ్స్ వారీ ఖాళీలు: అథ్లెటిక్స్ 5, షటిల్ బ్యాడ్మింటన్ 3, బాడీ బిల్డింగ్ 2, క్రికెట్ 8, ఫుట్‌బాల్ 9, హాకీ 9, కబడ్డీ 7, టేబుల్ టెన్నిస్ 2, వాలీబాల్ 6, వెయిట్ లిఫ్టింగ్ 5
అర్హత: ఆయా స్పోర్ట్స్ విభాగాలకు సంబంధించి జాతీయ/ అంతర్జాతీయ స్థాయుల్లో (2014, 2015, 2016 సంవత్సరాల్లో) పార్టిసిపేట్ చేసి ఉండాలి.
వయసు: ఆగస్టు 10 నాటికి 18 నుంచి 26 ఏళ్ల మధ్య ఉండాలి. ఎంపికైన ట్రైనీ స్పోర్ట్స్ అభ్యర్థులకు స్టయిపెండ్ కింద నెలకు రూ.15,000 + కిట్ రూ.10,000(ఏడాదికి) + మెడిక్లెయిమ్ + యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ రూ.3,500(ఏడాదికి) చెల్లిస్తారు. షేరింగ్ బేసిస్ మీద నివాస సౌకర్యం కల్పిస్తారు.
దరఖాస్తు ఫీజు: రూ.100
ఆఫ్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31
చిరునామా: Jt General Secretary Mumbai Port Trust Sports Club, 2nd Floor, Railway Managers Building, Ramjibhai Jamani Marg, Near Vasant hotel, Ballard Estate, Mumbai - 400001
వెబ్‌సైట్: http://mumbaiport.gov.in

నిట్ రూర్కెలా

రూర్కెలాలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (నిట్)- **టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు: 203**
పోస్టులు: ప్రొఫెసర్, అసోసియేట్ ప్రొఫెసర్, అసిస్టెంట్ ప్రొఫెసర్
అర్హత: బిఇ/ బిటెక్/ బిఆర్క్/ ఎం ఆర్క్/ ఎంబిఏ/ పీజీడీబీఎంతోపాటు పిహెచ్‌డి పూర్తిచేసి ఉండాలి.
ఎంపిక: రాత పరీక్ష, టెక్నికల్, పర్సనల్ ఇంటర్వ్యూ
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.nitrkl.ac.in

ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?

ప్రాథమిక హక్కులు

1. మానవుడు సంపూర్ణంగా, పరిపూర్ణంగా సర్వతోముఖాభివృద్ధి చెందడానికి ఏవి ఉపయోగపడతాయి?
ఎ) ప్రాథమిక హక్కులు బి) ప్రాథమిక విధులు
సి) ఆదేశిక సూత్రాలు డి) ఏదీకాదు
2. ఒక రాజ్యం లక్షణం, స్వభావం అది ప్రజలకు అందించే హక్కుల ఆధారంగా తెలుస్తుందని ఎవరు పేర్కొన్నారు?
ఎ) మహాత్మాగాంధీ బి) నెహ్రూ
సి) హెచ్.జె.లాస్కీ డి) జె.డబ్ల్యూ.గార్నర్
3. ప్రాథమిక హక్కులు సాధారణ చట్టాల కంటే అత్యున్నతమైనవి అని పేర్కొన్న సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి?
ఎ) హెచ్.జె.కానియా బి) కె.జి.బాలకృష్ణన్
సి) పతంజలిశాస్త్రి డి) ఎవరూ కాదు
4. జాతీయ ఉద్యమ కాలంలో 'స్వరాజ్' అనే బిల్లును (1895) ప్రతిపాదించి అందులో భారతీయులకు 'వాక్, భావ ప్రకటన' స్వేచ్ఛలను అందించాలని తొలిసారి డిమాండ్ చేసింది?
ఎ) అనిబిసెంట్ బి) మహాత్మాగాంధీ
సి) సర్దార్ వల్లభాయ్ పటేల్ డి) తిలక్
5. 1925లో 'Common wealth of India' అనే బిల్లును ప్రతిపాదించి అందులో ఐరిష్ రిపబ్లికన్లకు అందించిన హక్కులను భారతీయులకు కూడా ఇవ్వాలని డిమాండ్ చేసింది ఎవరు?
ఎ) అనిబిసెంట్ బి) బాలగంగాధర్ తిలక్
సి) గాంధీ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్
6. భారతీయులకు ప్రాథమిక హక్కులు కల్పించాలని ఏ సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ (1931) తొలిసారిగా డిమాండ్ చేసింది?
ఎ) మద్రాస్ సమావేశం బి) కరాచీ సమవేశం
సి) కలకత్తా సమావేశం డి) ఏదీకాదు
7. 1935 భారత ప్రభుత్వ చట్టంలో కొన్ని ప్రాథమిక హక్కులను బ్రిటిషర్లు భారతీయులకు అందిస్తుండగా అడ్డుకొన్నవారు?
ఎ) మింటో - మార్లే బి) మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్
సి) లార్డ్ రీడింగ్ - సర్‌జాన్ సైమన్
డి) గాంధీ - అంబేద్కర్
8. 1944-45లో ప్రాథమిక హక్కుల పరిశీలనపై జాతీయ కాంగ్రెస్ ఎవరి అధ్యక్షతన ఒక సమన్వయ సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) సర్ తేజ్‌బహదూర్ సప్రూ బి) పటేల్
సి) అనిబిసెంట్ డి) బాలగంగాధర్ తిలక్
9. రాజ్యాంగ పరిషత్తు ఎవరి అధ్యక్షతన ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని ఏర్పాటు చేసింది?
ఎ) జె.బి.కృపలాని బి) బి.ఎన్.రావ్
సి) నెహ్రూ డి) సర్దార్ వల్లభాయ్ పటేల్
10. ప్రాథమిక హక్కుల సలహా సంఘాన్ని రాజ్యాంగ పరిషత్తు ఎప్పుడు ఏర్పాటు చేసింది?
ఎ) 1946 బి) 1947 సి) 1948 డి) 1949
11. ప్రాథమిక హక్కుల సలహా సంఘంలో సభ్యుల సంఖ్య?
ఎ) 54 బి) 64 సి) 55 డి) 65
12. ప్రాథమిక హక్కుల ఉపసలహా సంఘం అధ్యక్షుడు?
ఎ) బి.ఎన్.రావ్ బి) డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
సి) కె.ఎం.మున్షీ డి) జె.బి.కృపలాని
13. ప్రాథమిక హక్కులను రాజ్యాంగ నిర్మాతలు ఏ దేశ రాజ్యాంగం నుంచి స్వీకరించారు?
ఎ) అమెరికా బి) రష్యా సి) ఫ్రాన్స్ డి) ఐర్లాండ్
14. ప్రాథమిక హక్కులను రాజ్యాంగంలో ఎక్కడ పొందుపరిచారు?
ఎ) 1వ భాగం 1-4 ఆర్టికల్స్
బి) 2వ భాగం 5-11 ఆర్టికల్స్
సి) 3వ భాగం 12-35 ఆర్టికల్స్
డి) 4వ భాగం 36-51 ఆర్టికల్స్
15. జాతీయ అత్యవసర పరిస్థితుల్లో ప్రాథమిక హక్కులను తాత్కాలికంగా రద్దు చేసే అధికారం ఎవరికి ఉంది?
ఎ) పార్లమెంట్ బి) రాష్ట్రపతి
సి) సుప్రీంకోర్టు డి) కేంద్ర ప్రభుత్వం
16. ఏ ప్రాథమిక హక్కు ఐదు అధికరణలను కలిగి ఉంది?
ఎ) సమానత్వపు హక్కు
బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు
17. రాజ్యాంగం పౌరుడికి కల్పించిన ప్రాథమిక హక్కులు ఎన్ని?
ఎ) 5 బి) 6 సి) 7 డి) 8
18. ఆస్తి హక్కును ఏ రాజ్యాంగ సవరణ చట్టం ద్వారా ప్రాథమిక హక్కుల జాబితా నుంచి తొలగించారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ చట్టం
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ చట్టం
సి) 1956, 7వ రాజ్యాంగ సవరణ చట్టం
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ చట్టం
19. ప్రస్తుతం ఆస్తిహక్కును చట్టబద్ధమైన హక్కుగా మారుస్తూ ఏ అధికరణంలో పొందుపరిచారు?
ఎ) 31వ అధికరణం బి) 31(ఎ)వ అధికరణం
సి) 300వ అధికరణం డి) 300(ఎ)వ అధికరణం



కొమ్ము సుందర్‌రాజు

జనరల్ స్టడీస్ - ఇండియన్ పాలిటీ



20. ఏ అధికరణం భారత పౌరులకు ఆరు రకాల ప్రాథమిక స్వేచ్ఛలను ప్రసాదిస్తుంది?
ఎ) 14వ అధికరణం బి) 17వ అధికరణం
సి) 19వ అధికరణం డి) 21వ అధికరణం
21. వాక్, భావప్రకటన స్వేచ్ఛలను ఏ అధికరణం తెలుపుతుంది?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)
22. చలనచిత్రాలు, వార్తాపత్రికలు, నవలలు ఏ అధికరణం ద్వారా భావప్రకటన వ్యక్త పరచవచ్చు?
ఎ) 18వ బి) 19(1-ఎ) సి) 21వ డి) 21(ఎ)
23. జీవించే హక్కు గురించి తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
24. ఏ ఒక్క పౌరుడిని 'చట్టం పేర్కొన్న పద్ధతి మినహా' మరోవిధంగా అతడి జీవనానికి, స్వేచ్ఛకు భంగం కల్గించరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 21వ బి) 22వ సి) 23వ డి) 24వ
25. 6-14 ఏళ్లలోపు బాలబాలికలకు ఉచిత, నిర్బంధ విద్యను అందించాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 20(ఎ) సి) 21వ డి) 21(ఎ)
26. ఏ రాజ్యాంగ సవరణ ద్వారా 21(ఎ) అర్టికల్‌ని రాజ్యాంగంలో చేర్చారు?
ఎ) 1976, 42వ రాజ్యాంగ సవరణ
బి) 1978, 44వ రాజ్యాంగ సవరణ
సి) 2001, 85వ రాజ్యాంగ సవరణ
డి) 2002, 86వ రాజ్యాంగ సవరణ
27. నిర్బంధంలోకి తీసుకొన్న వ్యక్తిని 24 గంటల లోపు సమీప న్యాయస్థానం, న్యాయమూర్తి ముందు హాజరుపరచాలని తెలిపే అధికరణం?
ఎ) 20వ బి) 21వ సి) 22వ డి) 23వ
28. మానవ అక్రమ రవాణా, వెట్టిచాకిరి వంటి అమానుష చర్యలు నిషేధమని తెలిపే ప్రాథమిక హక్కు?
ఎ) సమానత్వపు హక్కు బి) స్వాతంత్ర్యపు హక్కు
సి) మతస్వాతంత్ర్యపు హక్కు
డి) పీడనాన్ని నిరోధించే హక్కు
29. అస్పృశ్యత నివారణను తెలిపే అధికరణం?
ఎ) 17వ బి) 18వ సి) 19వ డి) 20వ
30. అమల్లో ఉన్న చట్టాన్ని అతిక్రమించనిదే ఏ ఒక్క వ్యక్తిని దోషిగా పరిగణించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
31. అత్యవసర పరిస్థితి కాలంలో సైతం రద్దుకాని అధికరణలు?
ఎ) 17, 18 బి) 19వ సి) 20, 21 డి) 23, 24
32. స్త్రీలు, బాలబాలికల అక్రమ రవాణా నిరోధక చట్టాన్ని ఎప్పుడు రూపొందించారు?
ఎ) 1956 బి) 1975 సి) 1986 డి) 2002
33. ప్రభుత్వం నిషేధించిన సంస్థలు, సంఘాలను ఏర్పాటు చేసుకోరాదని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-బి) సి) 19(1-సి) డి) 19(1-డి)
34. భారతదేశంలో ప్రధాని మొదలుకొని సామాన్య పౌరుడి వరకు చట్టం దృష్టిలో అందరూ సమానులే అని తెలిపే అధికరణం?
ఎ) 14వ బి) 15వ సి) 16వ డి) 17వ
35. 'అస్పృశ్యత' పదాన్ని ఉపయోగించరాదని ఏ హైకోర్టు తీర్పు ఇచ్చింది?
ఎ) మద్రాస్ బి) మైసూరు
సి) బొంబాయి డి) ఢిల్లీ
36. ఆయుధాలు ధరించకుండా, శాంతియుతంగా సమావేశాలను ఏర్పాటు చేసుకొనే స్వేచ్ఛను ఏ అధికరణం ద్వారా కల్పించారు?
ఎ) 19(1-ఎ) బి) 19వ సి) 19(1-బి) డి) 19(1-డి)
37. ప్రతి పౌరుడు భారతదేశంలోని ఏ ప్రాంతంలోనైనా స్థిర నివాసం ఏర్పాటు చేసుకోవచ్చు. కానీ జమ్మూకశ్మీర్, గిరిజన ప్రాంతాల్లో స్థిర నివాసం ఏర్పాటు చేసుకోరాదు అని తెలిపే అధికరణం?
ఎ) 19(1-ఎ) బి) 19(1-సి) సి) 19(1-డి) డి) 19(1-ఇ)
38. మతవ్యాప్తి, మత అభివృద్ధికి ఖర్చు చేసిన వ్యయంపై పన్నులు చెల్లించనక్కరలేదు అని తెలిపే అధికరణం?
ఎ) 27వ బి) 28వ సి) 29వ డి) 30వ
39. మైనార్టీలు విద్యా సంస్థలను ఏర్పాటు చేసుకోవచ్చు అని తెలిపే అధికరణం?
ఎ) 30వ బి) 31వ సి) 31(ఎ) డి) 31(బి)
40. ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లినప్పుడు పౌరుడు ఏ అధికరణం ప్రకారం సుప్రీం కోర్టును ఆశ్రయించవచ్చు?
ఎ) 30వ బి) 31వ సి) 32వ డి) 33వ
41. ప్రాణరక్షణ గురించి తెలిపే ఆర్టికల్?
ఎ) 17వ బి) 19వ సి) 20వ డి) 21వ
42. ఆస్తి హక్కు(31వ అధికరణం)పై సవరణ, పరిమితులను విధించే అధికారం 368 అధికరణం ప్రకారం పార్లమెంట్‌కు లేదు అని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?
ఎ) గోలక్‌నాథ్ Vs పంజాబ్ (1967)
బి) కేశవానందభారతి Vs కేరళ(1973)
సి) మినర్వామిల్స్ Vs ఢిల్లీ(1980)
డి) ఎ.కె.గోపాలన్ Vs మైసూర్(1950)
43. నిర్బంధించిన వ్యక్తిని 24 గంటల్లోపు కోర్టుకు హాజరుపరిచే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) సెర్షియోరరీ
44. మత స్వేచ్ఛ గురించి తెలిపే అధికరణం?
ఎ) 23వ బి) 24వ సి) 25వ డి) 29వ
45. ఏ అధికరణం ప్రకారం బలహీన వర్గాలు తమ భాష, సంస్కృతులను పరిరక్షించుకోవచ్చు?
ఎ) 29వ బి) 30వ సి) 31వ డి) 32వ
46. పార్లమెంట్, శాసనసభ్యులు రూపొందించే చట్టాలు ప్రాథమిక హక్కులకు విరుద్ధంగా ఉంటే అవి చెల్లవని తెలిపే అధికరణం?
ఎ) 12వ బి) 13వ సి) 14వ డి) 15వ
47. నేరం రుజువు కానిదే శిక్ష విధించరాదని తెలిపే అధికరణం?
ఎ) 19వ బి) 20వ సి) 21వ డి) 22వ
48. సాయుధ దళాల ప్రాథమిక హక్కులపై ఎవరు షరతులు విధిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) రక్షణశాఖ
సి) సుప్రీంకోర్టు డి) పార్లమెంట్
49. అర్హత లేకుండా పదవిలో కొనసాగడాన్ని నివారించే రిట్?
ఎ) హెబియస్ కార్పస్ బి) మాండమస్
సి) ప్రొహిబిషన్ డి) కో-వారెంట్
50. భారత రాజ్యాంగ చరిత్రలో స్వేచ్ఛ హక్కుకు సంబంధించి తొలి కేసు?
ఎ) ఎ.కె.గోపాలన్ Vs మైసూరు(1950)
బి) మేనకాగాంధీ కేసు(1978)
సి) గోలక్‌నాథ్ Vs పంజాబ్(1967)
డి) కేశవానందభారతి Vs కేరళ(1973)

సమాధానాలు

1) ఎ	9) డి	17) బి	25) డి	34) ఎ	43) ఎ
2) సి	10) బి	18) బి	26) డి	35) బి	44) సి
3) సి	11) సి	19) డి	27) సి	36) సి	45) ఎ
4) డి	12) డి	20) సి	28) డి	37) డి	46) బి
5) ఎ	13) ఎ	21) ఎ	29) ఎ	38) ఎ	47) బి
6) బి	14) సి	22) బి	30) బి	39) ఎ	48) డి
7) సి	15) బి	23) సి	31) సి	40) సి	49) డి
8) ఎ	16) ఎ	24) ఎ	32) ఎ	41) డి	50) ఎ
			33) సి	42) ఎ	

ఉద్యోగాలు

ఐఐఎస్ఇఆర్‌బి

భోపాల్‌లోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐఐఎస్ఇఆర్‌బి)- **నాన్ టీచింగ్ పోస్టుల** భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

ఖాళీలు: 10

పోస్టులు: డిప్యూటీ రిజిస్ట్రార్ 1, సీనియర్ సైంటిఫిక్ ఆఫీసర్ 1, సైంటిఫిక్ ఆఫీసర్ (ఫిజిక్స్) 1, మెడికల్ ఆఫీసర్ 1, టెక్నికల్ సూపరింటెండెంట్ (కంప్యూటర్ సైన్స్) 1, సైంటిఫిక్ సూపరింటెండెంట్ (బయాలజీ) 1, అసిస్టెంట్ ఇంజనీర్ (సివిల్) 1, టెక్నికల్ అసిస్టెంట్ 1, అసిస్టెంట్ సెక్యూరిటీ ఆఫీసర్ 1, ఆఫీస్ అసిస్టెంట్ (లీగల్) 1

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: సెప్టెంబరు 8

వెబ్‌సైట్: http://recruitment.iiserb.ac.in/IIS-ERB

యూపీఎస్సీ

యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యూపీఎస్సీ)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 54

పోస్టులు - ఖాళీలు: అసిస్టెంట్ డైరెక్టర్ - కెమిస్ట్రీ 1, అసిస్టెంట్ ఇంజనీర్ 3, స్పెషలిస్ట్ గ్రేడ్ 3 అసిస్టెంట్ ప్రొఫెసర్ 37, అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ 6, డ్రిల్లర్ ఇన్‌ఛార్జ్ 5, లెక్చరర్ 2

అర్హత: పోస్టును అనుసరించి బిఇ/ బిటెక్/ ఎమ్మెస్సీ/ ఎంబిబిఎస్/ ఎండి/ ఎమ్మెస్/ డిఎం/ ఎంసిహెచ్ ఉత్తీర్ణతతోపాటు సంబంధిత రంగంలో కనీసానుభవం ఉండాలి. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా

ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 31

వెబ్‌సైట్: www.upsconline.nic.in

నీతి ఆయోగ్

నేషనల్ ఇన్‌స్టిట్యూషన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ ఇండియా ఆయోగ్ (నీతి ఆయోగ్)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **మొత్తం ఖాళీలు:** 173

పోస్టులు - ఖాళీలు: అడ్వైజర్/ సీనియర్ అడ్వైజర్ 7, జాయింట్ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, డిప్యూటీ అడ్వైజర్ (ఫ్లెక్సీబుల్) 19, సీనియర్ రీసెర్చ్ ఆఫీసర్ 28, రీసెర్చ్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ (ఫ్లెక్సీబుల్) 28, ఎకనామిక్ ఆఫీసర్ 44

అర్హత: పోస్టును అనుసరించి పీజీ/ ఎంబిబిఎస్

వయసు: 26 నుంచి 50 ఏళ్ల మధ్య ఉండాలి

ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూ ద్వారా

దరఖాస్తుకు చివరి తేదీ: ఆగస్టు 25, 2017

వెబ్‌సైట్: www.niti.gov.in





భలే బబుల్స్

హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్... సాయంత్రం సమయం. సందర్శకులతో ఆ ప్రాంతమంతా సందడిగా ఉంది. కార్యక్రమం ఎప్పుడు మొదలవుతుందా అని అందరి ముఖాల్లో ఒకటే టెన్షన్. ఆ సమయం రానే వచ్చింది. ఒక్కసారిగా కొన్ని లక్షల గాలి బుడగలతో హార్బర్ మొత్తం నిండిపోయింది. సందర్శకుల ఆనందాలకు అవధులు లేవు. పిల్లలైతే గాలి బుడగలను పట్టుకుంటూ కేరింతలు కొట్టారు. పెద్దలు ఆ సుందరదృశ్యాన్ని తమ మొబైల్‌లో బంధించారు.

గాలి బుడగలను చూస్తే బాల్యం గుర్తొస్తుంది. సరిగ్గా ఆ బాల్యస్మృతులు గుర్తు చేయాలనే ఆలోచనతోనే ఈ బబుల్స్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించారు. కొన్ని వేల గాలి (నీటి) బుడగలను గాలిలోకి వదిలే ఈ ప్రాజెక్టుకు 'మెమోరియల్ రీబర్త్' అని పేరు పెట్టారు. హాంకాంగ్‌లోని విక్టోరియా హార్బర్ కేంద్రంగా దీన్ని చేపట్టారు. మూడు మీటర్ల పొడవుండే ఒక ప్రత్యేక యంత్రంపై 50 బబుల్స్‌ను వదిలే పరికరాలను అమర్చారు. వాటిని రకరకాల డైరెక్షన్లలో అమర్చారు. ఈ యంత్రాన్ని హార్బర్ సమీపంలోని సెంటర్‌లో అమర్చారు. ఈ యంత్రంతో ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్‌ను గాలిలోకి వదిలారు. కొన్ని నిమిషాల్లోనే కొన్ని లక్షల బబుల్స్‌తో హార్బర్ మొత్తం నిండిపోయింది. అంతే.... ఆ ప్రాంతమంతా సందర్శకుల కేరింతలతో హడావిడిగా మారింది. ఒక్కసారిగా సందర్శకులు తమ ఫోన్‌లకు పనిచెప్పారు. సెల్ఫీలు దిగుతూ, ఫొటోలు తీస్తూ ఆనందంగా గడిపారు. హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్‌ను చూస్తూ సందర్శకులు తమ బాల్యస్మృతులను గుర్తుచేసుకున్నారు.

- ఒక్క నిమిషానికి 10 వేల బబుల్స్ గాలిలోకి వదిలారు. అంటే 20 నిమిషాల్లో లక్షల గాలి బుడగలు గాలిలో చేరాయి.
- హార్బర్ బ్యాక్‌డ్రాప్‌లో బబుల్స్ కనిపించేలా ఏర్పాటు చేయడంతో ఆ ప్రాంతం కనువిందుగా మారింది.
- కొన్ని లక్షల బబుల్స్ వదలడంతో హార్బర్ సిటీ మాల్ మొత్తం బబుల్స్‌తో నిండిపోయింది.
- ప్రతి 15-20 నిమిషాలకొకసారి 35 లీటర్ల నీటిని కలిపి బబుల్స్ వదిలారు.

ఎవరిదీ ఆలోచన?

జపాన్‌కు చెందిన 47 ఏళ్ల ఒహమాకీ ఆలోచన ఇది. "నా ఎగ్జిబిషన్‌లోని స్పేస్ మొత్తం బబుల్స్‌తో నింపాలనుకున్నాను. సందర్శకులకు కొత్తగా ఏదైనా అందించాలని అనుకున్నాను. ఆ ఆలోచన రూపమే ఈ బబుల్స్. ఒకవేళ బబుల్ మాదిరిగా ప్రపంచం అదృశ్యమైపోతే ఎలా ఉంటుంది? అన్న ఆలోచన రేకెత్తించాలన్నది కూడా కారణమే. పబ్లిక్ ఆర్ట్ ప్రాజెక్ట్‌లో భాగంగా ఈ బబుల్స్‌ను వదిలే ప్రాజెక్ట్‌ను ప్రారంభించాం" అన్నారాయన..



'మెమోరియల్ రీబర్త్' ప్రాజెక్ట్ ఒక్కరోజు మాత్రమే చేస్తున్నారనుకుంటే పొరపాటే. ఆగస్టు 2న ప్రారంభించిన ఈ కార్యక్రమం 20వ తేదీ వరకు కొనసాగుతుంది. అందరు సందర్శకులకూ అవకాశం కల్పించాలని బబుల్స్ ప్రోగ్రామ్‌ను కొనసాగిస్తున్నారు. ఇక్కడ వదిలే బబుల్స్ అన్నీ ఒకేలా ఉండవు. దాదాపు 20 రకాల బబుల్స్ వదులుతుంటారు. రంగు రంగుల బబుల్స్‌తో పిల్లా పెద్దా తేడా లేకుండా అందరూ ఎంజాయ్ చేస్తున్నారట. ఇలా లక్షల కొద్దీ బబుల్స్‌ను గాలిలోకి వదలడం ఇదే మొదటిసారి. ప్రపంచంలో ఎక్కడా కూడా ఇలాంటి ఆర్ట్ ఎగ్జిబిషన్‌ను నిర్వహించలేదట. రోజూ బబుల్స్ వదిలే సమయానికి హార్బర్ ప్రాంతమంతా సందర్శకులతో కిటకిట లాడుతోందట!

చకచకా చెప్పండి

బిరబిర పారే నీటిలో గిరగిరా తిరిగే సుళ్లు
సురసుర కాగే నూనెలో కరకర లాడే మురుకులు

జంతర్‌మంతర్

1. గసంతి ▸ ....
2. విషంశే ▸ ....
3. ఊలయ ▸ ....

జంబ్లింగ్ వర్డ్స్

1. USOP ▸ ....
2. OULD ▸ ....
3. OKBO ▸ ....

పదాలు కనుక్కోండి

E	D	E	P	T	I	G	D	L	O
T	N	R	E	Q	P	N	D	L	S
A	A	O	O	U	I	G	L	S	B
C	E	T	S	F	H	B	F	B	S
S	D	M	C	T	O	O	R	O	R
L	O	R	A	N	U	F	P	T	V
H	W	M	N	C	Q	T	E	S	O
N	W	H	X	O	V	R	P	L	S
D	O	I	A	Z	A	G	U	T	I
L	B	S	T	T	Z	M	A	K	C

FIND, FOR, FUN, CAME, CAN, CAR, AND, ARE, TOO, WHAT

జతపరచండి



- Fire Truck
- Crane
- Ambulance
- Car
- Glider
- Airplane

చుక్కలు కలపండి



టంగ్ ట్విస్టర్స్

1. Whoever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan


చెప్పగలరా?

వరుడులో ఉన్నా కానీ గురుడులో లేను
మధులో ఉన్నా కానీ మత్తులో లేను
ఆవులో ఉన్నా కానీ ఆవలో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

మీకు తెలుసా?

మనం ప్రతి ఏటా 19.4 బిలియన్ పౌండ్ల ప్లాస్టిక్ చెత్తను సముద్రంలోకి వదులుతున్నాం.

రంగులు వేయండి



నవ్వుల్ నవ్వుల్

టీచర్ : స్వెటర్‌ను అలా విసిరి పారేస్తున్నావు. దాని విలువ తెలుసా రా నీకు?

చింటూ : నాకు తెలియదు టీచర్!

టీచర్ : ఒక స్వెటర్ అల్లాలంటే మూడు గొర్రెలు కావాలి తెలుసా?

చింటూ : అవునా టీచర్! గొర్రెలు స్వెటర్లు అల్లుతాయని నాకిప్పటి వరకూ తెలియదు.

టీచర్ : !!!!!!!!

మిస్టర్ మేధావి : రాంబాబూ! నీ పిల్లలు బాగా ఎదిగిపోయారు! ఏరా రాము, సోము మీరు ఏం చేస్తున్నారు ఇప్పుడు?

రాము : నేను ఎస్ఎమ్ఎస్ చేస్తున్నా.

సోము : నేను ఎమ్ఎమ్ఎస్ చేస్తున్నాను.

మిస్టర్ మేధావి : ఎంత ఇబ్బందైనా పిల్లల్ని బాగా చదివిస్తున్నావు రా!

రాంబాబు : !!!!!!!!

దారి కనుక్కోండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. SOUP 2. LOUD 3. BOOK
జంతర్‌మంతర్ : 1. సంగతి 2. విశేషం 3. ఊయల
చెప్పగలరా? : వధువు

కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

వర్ధన్నపేట : మండల పరిషత్ కార్యాలయంలో చెట్లను నరికివేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బ్లాక్ ఆఫీస్ వద్ద వరంగల్ -ఖమ్మం ప్రధాన రహదారిపై మంగళవారం రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కొండేటి శ్రీధర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్తిరెడ్డి కేశవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మొక్కలు నాటాలని లక్ష్యాలు నిర్ధేశిస్తుండగా ఇక్కడ చెట్లను కూల్చివేస్తున్నారన్నారు. చెట్లను కూల్చివేయిస్తున్న వారికి అవార్డులు ప్రకటించడం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ వర్ధన్నపేట, ఐనవోలు మండలాల అధ్యక్షులు బర్ల బాబు, వడిచర్ల శ్రీనివాస్, నరకుడు వెంకటయ్య, మల్లెపాక సమ్మయ్య, కొండేటి సత్యం, గుంటి కుమారస్వామి, మహేందర్, సారంగపాణి, వసూద్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.


రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

'ప్రభుత్వ ప్రోత్సాహకాలను పొందండి'


లబ్ధిదారులకు ఆటోలు పంపిణీ చేస్తున్న ఎక్సైజ్ సీఐ

రాయపర్తి : గుడుంబా తయారీదారులు, అమ్మకం దారులు మారి, ప్రభుత్వం అందించే పోత్రాహకాలను పొందాలని వర్ధన్నపేట ఎక్సైజ్ సీఐ కరుణశ్రీ సూచించారు. మంగళవారం మండలంలోని సన్నూరు, కొండాపురం గ్రామాల్లో పునరావాస పథకం కింద ప్రభుత్వం అందిస్తున్న ఆటోలను లబ్ధిదారులు తాళ్లరవి, కనుకుట్ల లక్ష్మీకి అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రభుత్వం గుడుంబా తయారీ దారులను గుర్తించి వారికి పునరావాసం కింద కుటుంబాలను పోషించుకునేందుకు ఉచితంగా రూ.2 లక్షల విలువ చేసే వివిధ వ్యాపార మార్గాలను అందిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ భాస్కర్‌రెడ్డి, సిబ్బంది రాజమౌళి, శ్రీనివాస్, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

స్వేరోస్ ఏనుగల్లు గ్రామ కమిటీ ఎన్నిక

పర్వతగిరి : మండలంలోని ఏనుగల్లులో స్వేరోస్ గ్రామకమిటీని మంగళవారం జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ జంగిలి యాకయ్య ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. గౌరవఅధ్యక్షుడిగా మాసాని శ్రీనివాసులు, అధ్యక్షుడిగా మాసాని భాస్కర్, ఉపాధ్యక్షులుగా కువారస్వామి, వినయ్, కార్యదర్శిగా సంతోష్, జాయింట్ సెక్రటరీగా సునీల్, కోశాధికారిగా శ్రవణ్, ఆర్గనైజర్లుగా మహేష్, భాస్కర్, సలహాదారులుగా చిర్ర మహేందర్, సభ్యులుగా రమేష్, శ్రీనివాస్, మధుకర్‌లను ఎన్నుకున్నారు.

రైతు సంఘం గ్రామ కమిటీ ఎన్నిక

పర్వతగిరి : మండలంలోని దౌలత్‌నగర్ గ్రామ రైతు సంఘాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బందెల వెంకన్న, ఉపాధ్యక్షుడిగా దొనికి కొముురయ్య, ప్రధానకార్యదర్శిగా బత్తిని రాజు, సహాయ కార్యదర్శిగా పోలోజు తిరుమలాచారి, కోశాధికారిగా ఐలపాక సోమేశ్వర్, ఆర్గనైజర్‌గా మూడు బాలు, కార్యవర్గ సభ్యులుగా షేక్ రహీమ్, దొనికెన రమేష్‌ను ఎన్నుకన్నారు.

HIT.. SUPERHIT.. నేడే చూడండి



శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00
రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15
సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00
నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00
రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00
రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00
శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00
శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00
సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15
స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45
వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00
అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00
సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00
విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15
కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00
శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15
సెన్సేషన్ ఇస్నోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00
యాదగిరి - సంతోష్‌నగర్ 11.15,2.30,6.00,9.15
శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00
ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15
ASIAN SPR MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40
ASIAN CINEMAS ATTAPUR అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30
ASIAN RADHIKA MULTIPLEX కాప్రా 10.40,1.25,4.30,10.30
ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00
ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40
PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00,
12.00,5.00,5.15,7.45,10.30,10.45
PVR CINEMAS INORBIT MALL 10.20,11.25,1.30,4.40,7.50,11.00
PVR CINEMAS RK COMPLEX ఎ/సి - 10.00,4.10,7.40,11.10
PVR CINEMAS CENTRAL MALL 10.10,1.20,4.20,7.50,11.00
PVR CINEMAS FROUM MALL 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00
INOX LIVE THE MOVIE GVK 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40
INOX 10.00,1.00,4.05,7.10,10.15
BIG Cinemas AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25
BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20
Cinépolis KUKATPALLY 10.00,1.05,4.10,5.00,7.15,10.20
Cinépolis CCPL - MALKAJGIRI 10.00,1.05,4.10,7.15,8.00,10.20
Cinépolis ATTAPUR 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00
TIVOLI SECUNDERABAD ఎ/సి - 10.40,1.50,4.40,10.50
Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30
MIRAJ CINEMAS 10.50,1.50,8.00,11.00
T ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00
BVK MULTIPLEX L.B.NAGAR 10.45,1.45,4.45,10.30
ASIAN CINEMAS - హన్మకొండ 10.30,4.25,10.15
GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30
- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25
SVC ప్రతిమ - కరీంనగర్ 1.50,4.40

స్వాతంత్ర్య వేడుకలో అపశ్రుతి



భవనంపై నుంచి పడి గాయాలపాలైన బాలుడు సిద్దు

రాయపర్తి (వరంగల్ రూరల్) : రాయపర్తి మండలకేంద్రంలో ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో అపశ్రుతి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే మండలకేంద్రంలోని ఎస్సీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో ఐత సిద్దు 4వ తరగతి అనే విద్యార్థి స్వాతంత్ర్య వేడుకలకు హజరై జాతీయ జెండాను పెట్టడానికి పాఠశాల భవనం పైకి వెళ్లి జెండాను కట్టమని హెచ్‌ఎం రాజయ్య కోరడంతో జెండాను కడుతుండగా కోతులు బెదిరించడంతో బాలుడు కాలు జారీ కింద పడ్డాడు. దీంతో హుటాహుటిన వర్ధన్నపేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా చికిత్స అందించిన వైద్యులు చేయికి బలమైన గాయమైందని చెప్పి వరంగల్ ఎంజీఎంకు తరలించారు. ఐత సిద్దుకు చేయి విరిగినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ సంధర్భంగా సిద్దు తండ్రి కుమారస్వామి మాట్లాడుతూ తల్లిదండ్రులకు చెప్పకుండా ఉపాధ్యాయులు గోప్యంగా ఉంచడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. తోటి విద్యార్థులు చెప్పే వరకు తమకు ఈ ఘటన తెలియదని, విద్యార్థులచే పాఠశాలలో పని చేయించడంపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

‘మట్టి’ మాట వుట్టిదేనా..?

● పేరుకే మట్టి గణపతి విగ్రహాలు ● భారీగా కొలువుదీరనున్న ప్లాస్టర్ ఆఫ్ పారీస్



విగ్రహాలకు కలర్ వేస్తున్న యువకుడు



కొనుగోలు చేసి తీసుకెళ్తున్న విగ్రహాలు

పరకాల: ప్రతియేట గణపతి నవరాత్రుల్లో భాగంగా మట్టి విగ్రహాలనే ప్రతిష్ఠింప చేయాలంటూ ఓ పక్క ప్రభుత్వం మరోపక్క అధికారులు చెబుతూనే ఉంటారు. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించేందుకు ప్రతీ ఒక్కరు సహకరించాలని అంటున్నప్పటికీ నిర్వాహకులు మాత్రం పెడచెవిన పెడుతున్నారు. దానికి విరుద్ధంగానూ పీవోపీ (ప్లాస్టర్ ఆఫ్ పారీస్) విగ్రహాలకే ప్రాధాన్యతనిస్తున్నారు. మట్టి గణపతే మహాగణపతి అంటూ బ్యానర్ కనిపిస్తూ ఉంటుంది. మరోవైపు దానికి ఎదురుగానే పీవోపీ విగ్రహం కొలువుదీరుతుంది. రసాయన విగ్రహాలతో పర్యావరణానికి ముప్పేనని ప్రతీ ఒక్కరు లెక్చర్ ఇస్తారు. తీరా చూస్తే భారీ విగ్రహానికి చందాలెన్ని జమ చేయాలో లెక్కలేస్తుంటారు. మట్టి గణపతి చేసే మేలు, పీవోపీ విగ్రహం చేసే కీడుపై లెక్చర్ ఇచ్చారు కదా..! అని అడిగితే మా ఒక్క విగ్రహంతో ఏమవుతుందిలే అని సమర్థించుకుంటారు. ఇక ఏదైనా కార్యక్రమాన్ని ఆర్భాటంగా మొదలు పెట్టడమే తప్ప దాని అంతిమ లక్ష్యాన్ని గాలికొదిలేసే అధికారులు సైతం పీవోపీ విగ్రహాలకు సై అంటారు. మట్టి గణపతినే పూజించాలని మొదలు పెట్టిన ప్రచారం నినాదంగానే మిగులుతోంది. అధికారులు నిర్లక్ష్యం, యువత బాధ్యతారాహిత్యమే దీనికి ప్రధాన అడ్డంకులుగా నిలుస్తున్నాయి. గణేష్ మండపాల్లో ప్లాస్టర్ ఆఫ్ పారీస్ విగ్రహాలు, ప్లాస్టిక్ పూలు కలిసి పర్యావరణ పూజగా ఉండాల్సిన గణేష్ ఉత్సవాల అసలు అర్థాన్ని మార్చేస్తున్నారు. పువ్వులకు, పత్రికి, ప్రసాదానికి ప్లాస్టికే మహా ప్రసాదంగా మారిపోతోంది. ఇక నవరాత్రులు పూర్తయిన తర్వాత ర్యాలీ తీసి ప్లాస్టిక్ కవర్లలోనే పులిహోర తింటారు. వాటర్ బాటిల్, ప్యాకెట్‌లలో నీళ్లు తాగి రోడ్డు మీదనే పడేస్తుంటారు. సర్వం ప్లాస్టిక్ మయం చేస్తుంటారు.

పర్యావరణ పరిరక్షణ మరిచామా..?

పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా ఇటీవల మొక్కలు నాటాం. మనం మొక్కలు కాపాడితే అవి మనల్ని కాపాడుతాయని నినాదాలు చేశాం. మరి గణపతి విగ్రహాల విషయంలో మాత్రం ఎందుకు పర్యావరణం కోణాన్ని విస్మరిస్తున్నారన్నది అంతుపట్టని విషయం. మరికొద్ది రోజుల్లో గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం కాబోతున్నాయి. వీధివీధినా విఘ్నేశ్వరుడి ప్రతిమలను ఏర్పాటు చేసి పత్రి ఫలాలతో ఏకదంతుడిని పూజించడానికి అందరూ సిద్ధంగానే ఉన్నారు. భారీ గణేష్ విగ్రహాలు ప్రతిష్ఠించడం, నిమజ్జనం చేయడం వంటి ప్రణాళికలు సైతం చేస్తూనే ఉన్నారు. కానీ పర్యావరణంపై పట్టించునేవారు కనిపించట్లేదు.

సైజుపై మోజు...

అరేయ్ పక్క బజార్లోవాళ్లకంటే మన విగ్రహమే పెద్దది. ఈ గొప్పలతోనే తిప్పలు మొదలవుతాయి. పక్కవారికంటే తమదే గొప్పగా ఉండాలంటూ అత్యధికశాతం నిర్వాహక కమిటీలు పోటీలు పడి భారీ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్నారు. దీంతో అనివార్యంగా ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో తయారయ్యే విగ్రహాలనే నిలబెట్టాల్సిన పరిస్థితి నెలకొంటోంది. ప్లాస్టర్ ఆఫ్ పారీస్‌తో తయారయ్యే విగ్రహాలు పర్యావరణానికి చాలా ప్రమాదకరమని ఈ విగ్రహాలు తీర్చిదిద్దడానికి వాడే రంగుల్లో పాదరసం, సీసం, ఆమ్లం వంటివి చాలా ఉంటాయి. ఇవన్నీ నీటిలో కలిసినప్పుడు కాలుష్యం విపరీతంగా పెరుగుతుంది. అంతేకాక విగ్రహాలు కరగడానికి కొన్ని నెలలు పడుతుంది. అలాగే గణపతి ప్రతిమలో వాడే ఇనుప చువ్వలు సైతం ప్రమాదకరంగా మారుతున్నాయి. మొత్తంగా ఇవన్నీ కలిసి జలాన్ని విషతుల్యం చేస్తూ జలాశయాల్లోని జీవరాసులు ఉనికికే ప్రమాదంగా పరిణమిస్తున్నాయి. మత్స్య సంపదతో పాటు జీవులన్నిటికీ ప్రత్యక్షంగా, పరోక్షంగా ప్రభావం చూపడం ద్వారా మానవాళికి అనేక అనారోగ్య సమస్యలతో పాటు వాతావరణాన్ని అస్తవ్యస్తం చేస్తుందని శాస్త్రీయంగా నిర్ధారణ అయింది. దీన్ని గుర్తించిన ప్రభుత్వం, పలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో పలు చోట్ల మట్టి గణనాథుల ప్రతిమలను తయారు చేయిస్తున్నారు. అన్ని చోట్ల మట్టి వినాయక విగ్రహాలను వాడాలని ప్రచారం చేసినా కళ్లు జిగేల్ మనే విగ్రహాలపై ఉన్న మోజుతో ఉత్సవ కమిటీలు ప్లాస్టర్ ఆఫ్ పారీస్ విగ్రహాలపై మక్కువ చూపుతున్నారు. కాగా, ఈ విగ్రహాలకు పెయింట్ వేసే సమయంలో తయారీదారులకు సైతం దీర్ఘకాలికంగా అనారోగ్యం బారీన పడుతారు. రంగులు వేసేవారికి కళ్లు, ముక్కు, చర్మం మండడంతో పాటు అంతిమంగా మూత్రపిండాలు, కాలేయం దెబ్బతింటాయి.

గణపతి పుట్టిందే నలుగు పిండితో

శివపార్వతుల ముద్దుబిడ్డ వినాయకుడు ఆయన జన్మకు పర్యావరణ రహస్యం దాగి ఉంది. నలుగుపిండితో తయారు చేసిన బొమ్మకు పార్వతీదేవి ప్రాణప్రతిష్ఠ చేసిందని పురాణాలు చెబుతున్నాయి. ఆ తర్వాత జరిగిన ఘటనలో గణపతికి ఏనుగు తలను అతికించారనేది పురాణం అందరికీ తెలిసిందే. ఈ విధంగా వినాయకుడి పుట్టుకలోనే పర్యావరణ హితం ఉండగా భక్తుల అనవసర ఆడంబరాల వల్ల పీవోపీ గణపతి విగ్రహాలు పర్యావరణానికి పెను సవాల్‌గా మారుతున్నాయి.

మేల్కొంటేనే మేలు...

ఇప్పటికే జరిగన నష్టాన్ని ఆలోచించకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మట్టివిగ్రహాలనే పూజించాల్సిన అవసరం ఉంది. అధికారులు సైతం ఈ కార్యక్రమాన్ని చిత్తశుద్ధితో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఎంతో ఉంది.

చిన్నారిని చూసి చలించిన కలెక్టర్



చిన్నారి మింటును పరామర్శిస్తున్న కలెక్టర్, తదితరులు

వరంగల్ రూరల్ : హన్మకొండ జేఎన్ఎస్ గ్రౌండ్‌లో మంగళవారం జరిగిన స్వాతంత్ర్య వేడుకల్లో ఓ ఆసక్తికర ఘటన చోటుచేసుకుంది. వేడుకులకు వచ్చిన ఓ వికలాంగ చిన్నారిని చూసి అతిథులు చలించిపోయారు. కలెక్టర్‌తోపాటు ఎమ్మెల్సీ, శాసన మండలి విప్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డిలు ఆ చిన్నారితో కాసేపు ముచ్చటించారు. వివరాల్లోకి వెళ్తే.. శాయంపేట మండల ప్రగతిసింగారం గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన మింటుకు గతంలో పాఠశాలలో ఉన్నట్టుండి తీవ్రజ్వరంతో మూర్ఛతో కిందపడిపోయాడు. దీంతో అతడి కాళ్లు, చేతులు చచ్చుపడిపోయాయి. అప్పటి నుంచి బాలుడికి వైద్యం చేయించే స్థోమత లేకపోవడంతో తల్లిదండ్రులు మిన్నకుండిపోయారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో చిన్నారి ఆనారోగ్య సమస్యను కలెక్టర్ దృష్టికి తీసుకురావడంతో కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్ ఆ బాలుడి వద్దకు వచ్చి ముచ్చటించారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయమైన అందజేస్తానని హామీ ఇచ్చారు. మింటుకు వీల్ చైర్‌తోపాటు చెవిలో రెడియేషన్ అందజేశారు. నర్సంపేట ప్రాంతంలో ఏర్పాటు చేయనున్న మానసిక కేంద్రంలో మింటును చేర్పించి సహాయ సహకారాలు అందజేస్తామని కలెక్టర్ బాలుడి తల్లిదండ్రులకు తెలిపారు.

ఆంధ్రజ్యోతి యూనిట్ ఆఫీస్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవం

మడికొండ: స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు మడికొండలోని ఆంధ్రజ్యోతి యూనిట్ కార్యాలయంలో మంగళవారం ఉదయం ఘనం గా నిర్వహించారు. ఎడిషన్ ఇన్‌చార్జి శంకర్‌రావు శెంకేసి మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జాతీయ నేతల చిత్రపటా లకు నివాళులు అర్పించారు. కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ వర్ధినేని రఘుపతిరావు, యాడ్స్ విభాగం అసిస్టెంట్ మేనేజర్ పెండ్యాల విజేందర్ రెడ్డి, సర్క్యులేషన్ విభాగం ఇన్‌చార్జి షరీఫ్, సర్క్యులేషన్ ఆఫీసర్ భాస్కర్, అకౌంటెంట్ వెంకటేశ్, స్టోర్స్ ఇన్‌చార్జి రవి, వివిధ విభాగాల సిబ్బందితో పాటు స్థానిక సెయింట్‌మాథ్యూస్ విద్యార్థులు పాల్గొన్నారు.



జాతీయ పతాకానికి వందనం చేస్తున్న ఎడిషన్ ఇన్‌చార్జి శంకర్‌రావు శెంకేసి, బ్రాంచి మేనేజర్ వి.రఘుపతిరావు

పాకాలలో పర్యాటకుల సందడి





సరస్సులో బోటు షికారు చేస్తూ, కట్టపై పాకాల అందాలను వీక్షిస్తున్న పర్యాటకులు

ఖానాపురం: ప్రముఖ పర్యాటక ప్రాంతమైన పాకాల సరస్సు వద్ద పర్యాటకుల సందడి నెలకొంది. మంగళవారం స్వాతంత్ర దినోత్సవం సెలవుదినం కావడంతో పర్యాటకులు పోటెత్తారు. సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన పర్యాటకులు పాకాల అందాలను తిలకించి పులికించి పోయారు. పాకాల పార్కులో విహరించి, రెస్టారెంట్‌లో భోజనాలు చేసి సేదతీరారు. సరస్సులో బోటు షికారు చేస్తూ సరస్సు అందాలు, చిలుకలగుట్ట పచ్చని ప్రకృతి అందాలను చూస్తు మైమరిచి పోయారు. పాకాల తూముపై, కట్టకింది భాగంలో పర్యాటకులు సందడి చేస్తు కనిపించారు.